

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 7 సంచిక : 292 గురువారం 24- 09 - 2026 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 8 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢీల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

















# ఎస్సీ,ఎస్టీ చట్టాలను పటిష్ట పరచాలి

## ఎస్సీ ఎస్టీల నిధులు ఎటు మళ్లించబడుతున్నాయి

▶▶ హక్కులు మావి పదవులు మీవి. ▶▶ షెడ్యూల్ కులాలకు చేయూతనివ్వాలి. ▶▶ దళిత గిరిజన ఆదివాసి ప్రజలపై జరుగుతున్న అణిచివేతను అరికట్టాలి. ▶▶ షెడ్యూల్ కులాలపై నిరంతరంగా జరుగుతున్న దాడులు. ▶▶ తెలుగు రాష్ట్రాల్లో అంతరించిపోతున్న ఆదివాసుల ఉనికి. ▶▶ ఎస్సీ ఎస్టీల హక్కులు పూర్తిగా హరించి వేయబడుతున్నాయి. ▶▶ ఈడబ్ల్యూఎస్ కోట అనుభవిస్తున్నది షెడ్యూల్ కులాల రిజర్వేషన్లే. ▶▶ రాష్ట్రమంతా ఏ పోలీస్ స్టేషన్లో నైనా ఎస్సీ ఎస్టీలను హీనంగా చూస్తున్నారు. ▶▶ కేవలం 15శాతం రిజర్వేషన్లకు పరిమితం చేసి రిజర్వేషన్ల పేరుమీద అవమానిస్తున్నారు. ▶▶ అన్ని విభాగాల్లో షెడ్యూల్ కులాలకు అన్యాయం జరుగుతుంది. ▶▶ రిజర్వేషన్లకు దిక్కులేదు అభివృద్ధికి ఆశలేదు పూర్తిగా లోపిస్తున్న ఎస్సీ ఎస్టీల మనుగడ.



డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:**

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల పట్ల జరుగుతున్న మానసిక ఆర్థిక శారీరక దాడుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉండి చేయూతనివ్వాలని డాక్టర్ బరిగెల శివ కోరారు. దేశ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటిసారి ఎస్సీ రిజర్వేషన్ చట్టం అమలు చేయబడినప్పటికిని ఎస్సీ వర్గీయులకు పెద్దగా ఉపయోగకరంగా కొనసాగకపోవడం చట్టాన్ని అన్ని విభాగాలలో పూర్తిస్థాయిలో అమలుపరచకపోవడం బాధాకరమన్నారు. దేశవ్యాప్తంగా 100 శాతం జనాభాలో అన్ని రాష్ట్రాలలో కలుపుకొని సుమారుగా 30 శాతం జనాభా వుంటుండగా కేవలం 15 శాతం రిజర్వేషన్తో సర్దిపెట్టుకుంటూ నిజాయితీగా రావలసిన హక్కులను రానివ్వకుండా చేయడం వల్ల ఎస్సీ ఎస్టీలు ఆదివాసులు వాళ్ల వాళ్ల హక్కులను పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.షెడ్యూల్ కులాలు అనగానే ప్రభుత్వాలు ఎక్కడ లేని చిన్న చూపును చూస్తున్నాయని గుర్తు చేశారు. 80 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి రిజర్వేషన్ల పరంగా చూసుకున్న భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల పరంగా చూసుకున్న ఏ విధంగా అభివృద్ధి చెందినట్లు కనిపించడం లేదని బాహాటంగా హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసుల మనుగడ పూర్తిగా నశించి పోతున్నట్లుగా కనిపిస్తుంది అన్నారు.ఎస్సీ ఎస్టీ ఆదివాసులు రాజకీయపరంగా రాజ్యాధికారంలో భాగమై అభివృద్ధి చెందగలిగినప్పుడే వాళ్ల వాళ్ల కులాల జీవన విధానం పెంపొందించబడుతుందని పేర్కొన్నారు.ఎస్సీ ఎస్టీలలో అభివృద్ధి చెందిన వ్యక్తులందరూ స్వార్థపరులైపోయి సొంత జాతిని లెక్కచేయకుండా రాజ్యాంగ ఫలాలను అభివృద్ధి ఫలాలను రిజర్వేషన్ల ఫలాలను క్షేత్రస్థాయిలో అనుభవిస్తూ సొంత సామాజిక వర్గాలను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో మతం ముసుగులో జరుగుతున్న దాడులన్నీ షెడ్యూల్ కులాలైన ఎస్సీల మీదనే ఎక్కువ జరుగుతున్నాయని మండిపడ్డారు. తెలంగాణలో రాజకీయంగా అభివృద్ధి చెందిన నేతలందరూ సొంత షెడ్యూల్ కులాల అభివృద్ధిని పట్టించుకోవడంలేదనే అపనిందలు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్నాయన్నారు.చివరకు షెడ్యూల్ కులాలు ఆదివాసుల నియోజకవర్గంలో రాజకీయ ప్రజా ప్రతినిధులుగా మంత్రులుగా ఎన్నికకాబడిన ప్రభుత్వ నేతలు కూడా తమ తమ సొంత సామాజిక వర్గాలను అంతంత మాత్రమే పట్టించుకుంటున్నారని నిందలు విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు.ప్రభుత్వ నిధులను రాబట్టుకొని షెడ్యూల్ కులాలకు ఆదివాసులకు ఉపయోగిస్తూ అభివృద్ధికి సహకరించాల్సిన నేతలందరూ వ్యక్తిగతమైన అభివృద్ధికి ఎక్కువ ఆసక్తిని చూపిస్తున్నట్లుగా తమ జాతుల అభివృద్ధి తరిగిపోవడం స్పష్టం చేస్తుందన్నారు.

కొత్త వాళ్లకు, యువతకు రిజర్వేషన్ల నియోజకవర్గాలలో పూర్తిస్థాయిలో రాజకీయాల్లో అవకాశం కల్పించాలని వాటితో పాటు షెడ్యూల్ కులాల ఉద్యోగుల పదోన్నతుల్లో ఎక్కడ చూసినా అన్యాయమే జరుగుతుందని వాటిని సవరిస్తూ షెడ్యూల్ కులాల ఉద్యోగులకు అధికారులకు పదోన్నతుల విషయంలో గాని ఉద్యోగ విషయంలో గాని రక్షణ కల్పించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు అధికారులు మాత్రమే అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డుపడుతున్నారని వాటికి పూర్తి భిన్నంగా రాష్ట్రమంతా ఇతర కులస్తులు ఇతర అధికారులు ఎక్కువ ఆస్తులు సంపాదించుకుంటున్నారన్నది వాస్తవం అన్నారు. షెడ్యూల్ కులాల యువత రాజకీయ అభివృద్ధి వైపు బాటలు వేస్తేనే ఎస్సీ ఎస్టీల మనుగడకు గట్టి పునాదులు వేయగల సమర్థతను కాపాడుకోగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ చట్టాల అమలు పటిష్టపరచబడాలని శక్తివంతంగా తీర్చిదిద్దబడాలని కోరారు. కేవలం షెడ్యూల్ కులాలను మాత్రమే టార్గెట్ చేసుకుంటూ హీనంగా ప్రవర్తిస్తున్నారని ఒకవేళ షెడ్యూల్ కులాలలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు ఉంటే వాళ్లను ఉపేక్షించాల్సిన పనిలేదని చట్టం ముందు న్యాయస్థానాల ముందు షెడ్యూల్ కులాల హక్కుల ముందు భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ముందు అందరు సమానమేనని నిజాయితీ పరులైన అధికారులకు,నిజాయితీపరులైన రాజకీయ నాయకులకు షెడ్యూల్ కులస్తులు ఎప్పుడు అండగా ఉంటారని అవినీతికి అక్రమాలకు పాల్పడుతూ షెడ్యూల్ కులాల పరువు తీయొద్దని మరొక్కసారి హెచ్చరించారు.ఏ వర్గంలోనైనా ఏ వ్యవస్థలోనైనా ఎస్సీ ఎస్టీల నిజాయితీ బలంగా వినిపించేలా నిలబడాలని కోరారు.

- రాష్ట్ర సీఎం ప్రత్యేక సమావేశ వివరాలు.
- దళితులు, గిరిజనులకు భరోసా.
- ప్రభుత్వ పథకాలు.. కార్యక్రమాల్లో పెద్దపీట.
- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ బాధితులకు సత్వర న్యాయం
- హైలెవెల్ కమిటీ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, ఎస్సీ ఎస్టీలపై అణిచివేతను అధిగమించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పని చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం--1989 అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, న్యాయస్థానాల్లో విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న ఆర్థిక సహాయం, పునరావాస చర్యలను ముఖ్యమంత్రి సమీక్షించారు. కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానాలు, మొబైల్ కోర్టుల పనితీరుతో పాటు చట్టంపై చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మిగతా 2లో..



మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు

## రూ.5 లక్షల ఎక్స్గ్రేషియా

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

ఆదిలాబాద్ రిమ్స్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియాను అందించనున్నట్టు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు.ఆదిలాబాద్లోని వివిధ హాస్పిటల్లలో చికిత్స పొందుతున్న పిల్లల ఆరోగ్య పరిస్థితిని మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే పిల్లలను హైదరాబాద్లోని కార్పొరేట్ హాస్పిటల్స్కు తరలించి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. రిమ్స్లో 150 బెడ్ల మాతా శిశు ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టబోతున్నామని మంత్రి వెల్లడించారు. అత్యాధునిక వసతులతో ఎంసీహెచ్ను వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

## కొత్త పరిశ్రమలకు మార్గం సుగమం



**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. డిసెంబర్ 7 నుంచి 9 వరకు జరగనున్న సమ్మిట్ ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యానికి అనుగుణంగా భారీ పెట్టుబడులను ఆకర్షించాలని భట్టి అధికారులకు సూచించారు. ఇందుకోసం దేశ, విదేశాల్లో రోడ్షోలు నిర్వహించడంతో పాటు పెట్టుబడులకు అవకాశాలున్న దేశాలు, నగరాలు, రంగాలపై ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని నిర్ణయించారు.సమ్మిట్ ఏర్పాట్ల పర్యవేక్షణకు దాదాపు 10 ప్రత్యేక అధికారుల కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. సీనియర్ అధికారులు, మంత్రులకు వివిధ బాధ్యతలు అప్పగించడంతో పాటు ప్రత్యేక వార్రూమ్ ఏర్పాటు చేసి రోజూ ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారు. అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు గతంలో కుదిరిన ఎంవోయూల అమలు పురోగతిని సమీక్షించాలని భట్టి సూచించారు. ప్రతినిధుల స్పందనను బట్టి సభా ప్రాంగణాల సంఖ్యను 4 నుంచి 6 లేదా 8కి పెంచే అంశాన్ని పరిశీలించనున్నారు. సమ్మిట్ను మూడు రోజుల కార్యక్రమానికే పరిమితం కాకుండా తెలంగాణకు దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూర్చే వేదికగా తీర్చిదిద్దాలని భట్టి పేర్కొన్నారు.



భవిష్యత్లో ప్రజల అవసరాలకు

## అనుగుణంగా మీ సేవ

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా, చేరువగా అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం 'మీ సేవ డోర్ డెలివరీ సర్వీసెస్'ను ప్రారంభించింది. మంత్రి శ్రీధర్బాబు ప్రత్యేక చొరవతో ఆర్టీసీ కళ్యాణ మండపంలో ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 108 ప్రభుత్వ మీ సేవ కేంద్రాలతో పాటు 5, 400కు పైగా ప్రైవేట్ మీ సేవ కేంద్రాలు సేవలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు. ప్రజల్లో మీ సేవ కేంద్రాలపై ఉన్న నమ్మకమే వాటి వినియోగానికి ప్రధాన కారణమన్నారు. భవిష్యత్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా మీ సేవ కేంద్రాల సంఖ్యను మరింత పెంచుతామని, వాటిని తగ్గించే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఇకపై ప్రజలు మీ సేవ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా 1100 టోల్ఫ్రీ నంబర్కు ఫోన్ చేయడం లేదా మీ సేవ పోర్టల్లో స్లాట్ బుక్ చేసుకోవడం ద్వారా ఇంటి వద్ద నుంచే సేవలు పొందే అవకాశం కల్పించినట్లు చెప్పారు. డోర్.. మిగతా 4లో..

**విజయవాడ సాయికృష్ణ మృతి కేసులో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు..** 6లో..

**వందేభారత్ రైలులో అగ్నిప్రమాదం..** 5లో..

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem
గురువారం 24- 09- 2026
www.jaibheemtv.com


# పైసలు ఒకే.. పరిశోదనెక్కడ.?



## గణేశ్ వద్ద భక్తుల రద్దీ.. రాత్రి 12 తర్వాత దర్శనం నిలిపివేత

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

ఖైరతాబాద్ బడా గణేశ్ దర్శనానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. గణేశ్ నిమజ్జనాన్ని పురస్కరించుకుని పోలీసులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. రాత్రి 12 గంటల నుంచి ఖైరతాబాద్ మహాగణపతి దర్శనాన్ని నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం బడా గణేశ్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలకు ఏర్పాట్లు ప్రారంభం కానున్నాయి. మహాగణపతి విగ్రహాన్ని తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం ఏపీ నుంచి భారీ టస్కర్ ఖైరతాబాద్‌కు చేరుకుంది. సుమారు 50 టన్నుల బరువున్న బడా గణేశ్ విగ్రహాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా తరలించేందుకు అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. శోభాయాత్ర జరిగే మార్గంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రద్దీ నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు.గణేశ్ నిమజ్జన శోభాయాత్రకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. శోభాయాత్ర భద్రత కోసం సుమారు 20 వేల మంది పోలీసులను మోహరించనున్నట్లు తెలిపారు. ఎల్లుండి జరిగే శోభాయాత్రపై 10 వేల కెమెరాలు, 24 డ్రోన్లతో నిఘా కొనసాగించనున్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదని సీపీ స్పష్టం చేశారు. భక్తులు, గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. భారీగా తరలివచ్చే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ మళ్లింపులు, బారికేడ్లు, పర్యవేక్షణ వ్యవస్థలను సిద్ధం చేస్తున్నారు. ఖైరతాబాద్ నుంచి ప్రారంభమయ్యే బడా గణేశ్ శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపడుతోంది.

**గణేశ్‌ను దర్శించుకున్న డీజీపీ సీవీ ఆనంద్**

తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఖైరతాబాద్ బడా గణేశ్‌ను దర్శించుకున్నారు. సెంట్రల్ జోన్ డీసీపీగా ఉన్నప్పటి నుంచి బడా గణేశ్‌ను దర్శించుకుంటున్నానని.. ఈసారి 14వ సారి స్వామివారిని దర్శించుకున్నట్లు తెలిపారు. గణేశ్ నిమజ్జన బందోబస్తు కోసం పోలీసు అధికారులు ఎంతో కష్టపడి పనిచేశారని పేర్కొన్నారు. శుక్రవారం జరగనున్న నిమజ్జన శోభాయాత్రకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.

## విద్యార్థుల్లో ఒత్తిడి నివారణకు అవగాహన కార్యక్రమాలు




**అమరావతి, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని పోగొట్టేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖామంత్రి నారా లోకేశ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖలపై మంత్రి సమీక్ష నిర్వహించిన నేపథ్యంలో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు.ఈ ఏడాది 'మిషన్ మార్చ్' విధానం ద్వారా పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేశ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు రాష్ట్రం లోని 963 పాఠశాలల్లో విద్యార్థులకు యోగా శిక్షణను ఇప్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థి దశ నుంచే యోగా చేయడం ద్వారా విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. వారిలో భయాన్ని, ఆందోళనను తగ్గించేందుకు యోగా సహాయపడుతుందని మంత్రి అన్నారు. దానితోపాటు.. యోగా వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని లోకేశ్ తెలిపారు.

- ఉత్త పుక్యానికి రూసా డబ్బులు పొందు కంటున్నారా.....?
- కాకతీయ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో రూసా ప్రాజెక్టు నిధుల వినియోగంపై తీవ్ర ప్రశ్నలు
- ఎక్విప్‌మెంట్ ఎక్కడ కొనుగోలు చేశారు..? పరిశోధన ఎంతవరకు జరిగింది..? సీసీ కెమెరాల్లో ఉన్న హాజరు మాత్రమేనా..?
- హాజరు పట్టిక ఇక్కడ పరిశోద నెక్కడ.
- రూసా డైరెక్టర్ ఆచార్య మల్లికార్జున్‌రెడ్డి వెంటనే స్పందించి విచారణ చేపట్టాలని డిమాండ్




**వరంగల్, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో రూసా ప్రాజెక్టు కింద పరిశోధకులకు కేటాయించిన నిధులు, ఫెలోషిప్‌లు, ప్రయోగశాల పరికరాల కొనుగోళ్లు, పరిశోధనా కార్యకలాపాలపై పలు ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రూసా ప్రాజెక్టు నిధులు నిబంధనల ప్రకారమే వినియోగించారా, సంబంధిత పరిశోధకుడు వాస్తవంగా పరిశోధనా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారా, లేక కేవలం హాజరు నమోదు చేసుకుంటున్నారా అనే ప్రశ్నలు చర్చనీయాంశంగా మారాయి. ఈ ఆరోపణల్లో వాస్తవాలను అధికారిక రికార్డుల ఆధారంగా తేల్చేందుకు సమగ్ర విచారణ జరపాలని పరిశోధక విద్యార్థులు కోరుతున్నారు. రూసా ప్రాజెక్టు కింద ఫెలోషిప్ అందుతున్న నేపథ్యంలో సంబంధిత పరిశోధకుడి హాజరు, పరిశోధన పురోగతి, ప్రయోగశాల కార్యకలాపాలు, ప్రాజెక్టు నిధుల వినియోగాన్ని అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా యూనివర్సిటీలోని సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించడం ద్వారా సంబంధిత పరిశోధకుడు వాస్తవంగా ల్యాబ్‌లో పరిశోధన చేస్తున్నారా, కేవలం హాజరు నమోదు చేసుకునేందుకే వస్తున్నారా అనే అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు. రూసా ప్రాజెక్టు నిధులతో పరిశోధనకు అవసరమైన పరికరాలు, కెమికల్స్, ల్యాబొరేటరీ సామగ్రి కొనుగోలు చేసినట్లయితే వాటి పూర్తి వివరాలను వెల్లడించాలని కోరుతున్నారు. ఏ పరికరాన్ని ఎప్పుడు కొనుగోలు చేశారు, ఎంత మొత్తానికి కొనుగోలు చేశారు, ఏ సంస్థ నుంచి కొనుగోలు చేశారు, సంబంధిత బిల్లులు ఎక్కడ ఉన్నాయి, ప్రస్తుతం ఆ పరికరాలు ఏ ల్యాబ్‌లో ఉన్నాయి, వాటిని పరిశోధన కోసం ఎలా వినియోగిస్తున్నారు అనే అంశాలపై అధికారిక రికార్డుల ఆధారంగా సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా రూసా ప్రాజెక్టు కింద నిధులు అందిన తర్వాత పరిశోధనలో ఎన్ని ప్రయోగాలు నిర్వహించారు, ఎన్ని ల్యాబ్ వర్క్‌లు పూర్తయ్యాయి, పరిశోధన పురోగతి ఎంత ఉంది, ఇప్పటివరకు ఎలాంటి ఫలితాలు సాధించారు, వాటికి సంబంధించిన ల్యాబ్ రికార్డులు, ప్రయోగాల వివరాలు, పరిశోధనా పురోగతి నివేదికలు ఎక్కడ ఉన్నాయనే విషయాలను కూడా విచారణలో పరిశీలించాలని కోరుతున్నారు. ప్రాజెక్టు నిబంధనల ప్రకారం పరిశోధకుడి హాజరు మాత్రమే కాకుండా వాస్తవంగా పరిశోధనా కార్యకలాపాలు జరుగుతున్నాయా లేదా అన్నది కూడా నిర్ధారించాల్సి ఉందని విద్యార్థులు అంటున్నారు. ఇందుకోసం హాజరు రిజిస్టర్లు, బయోమెట్రిక్ వివరాలు, సీసీ కెమెరా ఫుటేజీ, ల్యాబ్ లాగ్‌బుక్స్, ప్రయోగాల రికార్డులు, గైడ్ పర్యవేక్షణ వివరాలు, పరిశోధనా పురోగతి నివేదికలను పరస్పరం పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. రూసా ప్రాజెక్టు నిధులను నిబంధనలకు విరుద్ధంగా వినియోగించి ప్రయోజనం పొందుతున్నారనే ఆరోపణలు, విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో వాటిలో వాస్తవం ఎంత ఉందో అధికారిక విచారణ ద్వారా తేల్చాలని వారు కోరుతున్నారు. ఆరోపణలు విచారణలో నిజమని తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఆరోపణలకు ఆధారాలు లేవని తేలితే అధికారికంగా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే పరిశోధనా పత్రాల్లో రూసా ప్రాజెక్టుకు సంబంధించిన అకనాలెడ్జ్‌మెంట్ , ప్రాజెక్టు నిధులు లేదా ప్రయోగశాల వనరుల వినియోగానికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు చేశారా లేదా అనే అంశాన్ని కూడా పరిశీలించాలని కోరుతున్నారు. ఈ వ్యవహారంపై రూసా ప్రాజెక్టు డైరెక్టర్ ఆచార్య మల్లికార్జున్‌రెడ్డి వెంటనే స్పందించి ఆరోపణలపై సమగ్ర విచారణకు ఆదేశించాలని పరిశోధక విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత పరిశోధకుడి హాజరు నుంచి మొదలుకొని ప్రాజెక్టు నిధుల విడుదల, పరికరాల కొనుగోళ్లు, బిల్లులు, స్టాక్ రిజిస్టర్లు, ల్యాబ్ వినియోగం, పరిశోధనా పురోగతి వరకు ప్రతి అంశాన్ని పరిశీలించాలని కోరుతున్నారు. రూసా ప్రాజెక్టు నిధుల వినియోగంపై పారదర్శకత లేకపోతే ప్రాజెక్టు విశ్వసనీయతపై ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల కాకతీయ యూనివర్సిటీ ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టి రూసా నిధులు ఎక్కడ ఖర్చయ్యాయి, ఎలాంటి పరికరాలు కొనుగోలు చేశారు, పరిశోధన ఎంతవరకు జరిగింది, హాజరు వాస్తవమా, ల్యాబ్ కార్యకలాపాలు జరుగుతున్నాయా, ప్రాజెక్టు నిధుల వినియోగానికి సంబంధించిన పూర్తి లెక్కలు ఏమిటి అనే ప్రశ్నలకు రికార్డుల ఆధారంగా సమాధానం ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఈ అంశంపై కాకతీయ యూనివర్సిటీ అధికారులు, రూసా ప్రాజెక్టు యంత్రాంగం అధికారికంగా స్పందించి వాస్తవాలను వెల్లడించాలని పరిశోధక విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్సీ ఎస్టీ చట్టాలను పటిష్ట పరచాలి

మొదటి పేజీ తరువాయి





మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరగడం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతరావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, మట్టా రాగమయి, వెడ్మ బొజ్జు, మురళీ నాయక్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, రాష్ట్ర ఎస్‌సీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ బాబు, ఎస్సీ కమిషన్ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో క్రమంగా అయిదేండ్లలో ఎస్సీ ఎస్టీలపై అట్రాసిటీ కేసులు తగ్గుముఖం పట్టాయని అధికారులు వివరించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో, ప్రధానంగా 73 గ్రామాల్లో ఎక్కువ కేసులు నమోదవుతున్నాయని నివేదించారు. అక్కడ పోలీసు విభాగం ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరముందని తెలిపారు. జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీల మీటింగ్ లు క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఎస్‌సీ, ఎస్‌టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం కింద బాధితులకు చెల్లించాల్సిన నష్ట పరిహారాన్ని వెంటనే చెల్లించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపులతో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయాలన్నారు. అట్రాసిటీ ఘటనల్లో బాధితుల పట్ల ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించాలని, వారికి సకాలంలో నష్టపరిహారం, సహాయం, పునరావాసం అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఇటీవల షాబాద్ హత్యల కేసు, తుక్కుగూడలో నర్సుపై హత్యాచారం కేసులను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించి, బాధిత కుటుబాలకు సత్వర న్యాయం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దళితులు, గిరిజనులు, ఆదివాసీలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం, కార్యక్రమంలో వారికి తగినంత ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. దళితులు, గిరిజనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటినుంచో సొంత బిడ్డల్లా ఆదరించిందని, అందుకే పల్లెపల్లెనా ఇప్పటికీ ఇందిరమ్మను తలుచుకుంటున్నారని చెప్పారు. పేదలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములకు పట్టాలు అందించిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీదని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్‌సీ, ఎస్‌టీ వర్గాలకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ జనాభా దాదాపు 16 శాతం ఉంటే.. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో 31 శాతం మంది లబ్ధిదారులు ఎస్‌సీలే ఉన్నారన్నారు. ఎస్టీల జనాభా 10 శాతం ఉంటే, వారికి 17 శాతం ఇండ్లను మంజూరు చేశామని వివరించారు. రాష్ట్రంలోని 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో 3.48 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల దళితులు, గిరిజనులు, ఆదివాసీలు సహా పేద కుటుంబాలకు నాణ్యమైన భోజనం అందుతోందన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీల అవసరాలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తోందన్నారు. చదువు ఒక్కటే జీవితాలను మారుస్తుందని.. విద్యతోనే సమాజంలో అసమానతలకు, అణిచివేత రుగ్మతలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పిల్లలను చదువుతో పాటు క్రీడలవైపు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వం మీది. మీ సంక్షేమం, అభివృద్ధి కోసమే పనిచేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

# డాక్టర్ అనితా రెడ్డికి శ్రీ గణేష్ ఎక్సలెన్సీ అవార్డు-2026

**- సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు గుర్తింపు**

**హనుమకొండ, 23 సెప్టెంబర్,(జై భీమ్ న్యూస్)**

సమాజ సేవతో పాటు పర్యావరణ పరిరక్షణకు విశేషంగా కృషి చేస్తున్న డాక్టర్ అనితా రెడ్డికి 'శ్రీ గణేష్ ఎక్సలెన్సీ అవార్డు--2026' లభించింది. మనం ఫౌండేషన్, గ్లోబల్ హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ అండ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ సంయుక్తంగా ఆమె సేవలను గుర్తించి అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందజేశాయి. గణేష్ నవరాత్రుల సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలనే అవగాహన కల్పించడంతో పాటు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, డీజేలను నివారించడం, పర్యావరణానికి హాని కలిగించే వస్తువులను ఉపయోగించకుండా ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను డాక్టర్ అనితా రెడ్డి చేపడుతున్నారని నిర్వాహకులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, చెట్ల సంరక్షణ, చెట్ల నరికివేతను అరికట్టడం వంటి అంశాలపై పిల్లలు, యువత, పెద్దలకు అవగాహన కల్పిస్తున్న విధానం స్ఫూర్తిదాయకంగా ఉందని సంస్థ ఫౌండర్ చైర్మన్ అడ్వకేట్ డాక్టర్ చక్రవర్తి పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం, యువతను సన్మార్గంలో నడిపించేందుకు డాక్టర్ అనితా రెడ్డి చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. గణేష్ నవరాత్రుల్లో పర్యావరణ హిత కార్యక్రమాలు నిర్వహించే వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ అవార్డును అందిస్తున్నామని, ఈ ఏడాది డాక్టర్ అనితా రెడ్డికి అవార్డు అందించడం తమ సంస్థలకు గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ "పర్యావరణాన్ని కాపాడటం అంటే మనల్ని మనం కాపాడుకోవడంతో పాటు భావితరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని బహుమతిగా అందించడం. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. ఏ అవార్డు అందుకున్నా దానికి వన్నె తెచ్చేలా పనిచేయాలి. నేను మాటలతో కాకుండా చేతలతో చూపించడాన్ని నమ్ముతాను" అని అన్నారు. డాక్టర్ అనితా రెడ్డి అనురాగ్ సొసైటీ చైర్మన్‌గా, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలిగా సేవలందిస్తున్నారు.








## ఐ.ఇ.ఏ 109వ వార్షిక సదస్సు న్యూస్‌లెటర్ విడుదల

**కేయూ క్యాంపస్, 23 సెప్టెంబర్, (జై భీమ్ న్యూస్)**

ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ 109వ వార్షిక సదస్సుకు సంబంధించిన న్యూస్‌లెటర్‌ను కాకతీయ విశ్వవిద్యాలయంలో విడుదల చేశారు. విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి సమక్షంలో న్యూస్‌లెటర్‌ను విడుదల చేసినట్లు ఆచార్య బి. సురేష్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ 109వ వార్షిక సదస్సు నిర్వహణకు సంబంధించిన అంశాలు, కార్యక్రమాల వివరాలను న్యూస్‌లెటర్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. ఆర్థిక రంగానికి సంబంధించిన సమకాలీన అంశాలపై విద్యావేత్తలు, పరిశోధకులు, ఆర్థిక నిపుణుల మధ్య చర్చలకు ఈ వార్షిక సదస్సు వేదికగా నిలవనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ చీఫ్ కోఆర్డినేటర్ ఆచార్య అనిల్ కుమార్ ఠాకూర్‌తో పాటు విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.




## కాకతీయ యూనివర్సిటీలో మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్

**– ఈనెల 26న హ్యుమానిటీస్ బిల్డింగ్‌లో నిర్వహణ**

**హనుమకొండ, 23 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఈనెల 26న నిర్వహించనున్న మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం అధిపతి ప్రొఫెసర్ పెద్దమల్ల శ్రీనివాసరావు ఆవిష్కరించారు. హ్యుమానిటీస్ బిల్డింగ్‌లోని సెమినార్ హాల్‌లో ఈ మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పెద్దమల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు లభిస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్లేస్‌మెంట్ డైరెక్టర్ డా. చిర్ర రాజు మాట్లాడుతూ ఈ మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో హర్షిత్ గ్రూప్ ఐటీ కంపెనీ, మెహతా ఇండస్ట్రీస్, అవొగ్య సొల్యూషన్స్ తదితర సంస్థలు పాల్గొంటాయని తెలిపారు. 2024లో డిగ్రీ, ఇంజినీరింగ్, ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులు ఈ ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డా. చీకటి శ్రీనివాస్, డా. మామిడి లింగయ్య, డా. సంకినేని వెంకట్, డా. ఉమాశంకర్, దుర్గం కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో భక్తిశ్రద్ధలతో వినాయక పూజలు



**– కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్**

**వరంగల్, 23 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించిన పోలీస్ కమిషనర్, పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ప్రార్థించారు. పోలీసు సిబ్బంది సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీలు శ్రీనివాసు, సురేష్, ఏసీపీలు నాగయ్య, సురేందర్, ఆర్ఐలు సతీష్, ఉదయభాస్కర్, శ్రీధర్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## పెద్ద చెరువులో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అదనపు



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలంలోని పెద్ద చెరువులో జరుగుతున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ రవి బుధవారం పరిశీలించారు. నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు, గణేష్ మండపాల నిర్వాహకులు తరలివస్తున్న నేపథ్యంలో చెరువు వద్ద అధికారులు చేపట్టిన ఏర్పాట్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా చెరువు పరిసరాల్లో ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, పోలీస్ బందోబస్తు, నిమజ్జన ప్రాంతంలో లైటింగ్, విద్యుత్ సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, వాహనాల రాకపోకలు, భక్తుల కోసం చేపట్టిన ఇతర సౌకర్యాలను అదనపు కలెక్టర్ రవి పరిశీలించారు. నిమజ్జన సమయంలో భక్తులు నీటి వద్దకు వెళ్లకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ప్రమాదాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గణేష్ విగ్రహాలతో వచ్చే వాహనాలకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, నిమజ్జనం పూర్తయ్యే వరకు పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇతర సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే చెరువు పరిసరాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని సూచించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేలా నిర్వాహకులు, భక్తులు అధికారులకు సహకరించాలని అదనపు కలెక్టర్ రవి కోరారు. ప్రభుత్వ, పోలీసు శాఖల సూచనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి ఎంపీడీవో సుమనా వాణి, డిప్యూటీ తహసీల్దార్ రహీమ్, సీఐ ఎ. మహేందర్, ఎస్ఐ దేవేందర్, రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వడ్డేపల్లి చెరువులో భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమైన గణనాథుని నిమజ్జన కార్యక్రమం

**వరంగల్, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

వరంగల్‌లోని చిన్న వడ్డేపల్లి చెరువులో వినాయక నిమజ్జనోత్సవాలు బుధవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న, సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత కొబ్బరికాయలు కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఊరేగింపుగా తీసుకొచ్చిన గణపతి విగ్రహాలను చిన్న వడ్డేపల్లి చెరువులో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. నిమజ్జన ప్రక్రియను సురక్షితంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్రేన్ల సహాయంతో, చెరువులో ఏర్పాటు చేసిన నీటి తెప్పల ద్వారా విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రక్రియను అధికారులు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి మాట్లాడుతూ చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ, జీడబ్ల్యూఎంసీ, కుడా, విద్యుత్, ఇరిగేషన్, మత్స్య, ఆర్అండ్‌బీ, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో వర్ష సూచన ఉన్నందున భక్తులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జనం సమయంలో భద్రతా నిబంధనలు పాటిస్తూ అధికారులు సూచించిన ప్రాంతాల్లోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలని కోరారు. నిమజ్జన ప్రాంతంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు తదితర సౌకర్యాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు, రెవెన్యూ, జీడబ్ల్యూఎంసీ, కుడా తదితర శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో విధుల్లో పాల్గొన్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో గణనాథునికి వీడ్కోలు పలుకుతూ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.





## వినాయకుని పూజలో సంపత్ కుమార్

**పరకాల,23 సెప్టెంబర్ 2026 ( జై భీమ్ న్యూస్)**



పట్టణంలోని ఒకటో వార్డులో వారాల సంఘం, రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ సంపత్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరకాల ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని వినాయకుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు. నిమజ్జన ప్రాంతాల్లో ఈతగాళ్లు, 108 అంబులెన్స్, వైద్య సిబ్బంది, క్రేన్లు, అగ్నిమాపక సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు. విద్యుత్, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యాలు కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## ఇంటిపై పిడుగు.. దెబ్బతిన గోడలు

**కమలాపూర్/మాదన్నపేట, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

మాదన్నపేట గ్రామంలో కావటి కృష్ణమూర్తి ఇంటిపై పిడుగు పడటంతో గోడలు శిథిలమయ్యాయి. పిడుగు ప్రభావంతో ఇంటిలోని విద్యుత్ వైరింగ్ మొత్తం దెబ్బతినడంతో పాటు ఎలక్ట్రికల్ వస్తువులు కూడా కాలిపోయి పనిచేయకుండా పోయాయి. అయితే ఈ ఘటనలో ఇంటి సభ్యులకు ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఇంటి సమీపంలో ఉన్న పశువులకు కూడా ఎలాంటి నష్టం జరగలేదు. పిడుగు పడిన సమయంలో భారీ శబ్దం రావడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. పిడుగు ప్రభావంతో ఇంటి గోడలు దెబ్బతినడంతో పాటు విద్యుత్ పరికరాలు, వైరింగ్‌కు నష్టం వాటిల్లింది. ఘటనపై సంబంధిత అధికారులు పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
గురువారం 24- 09- 2026
www.jaibheemtv.com


# క్యాన్సర్ మందుల ధరలపై
# సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం


సామాజిక శాస్త్రవేత,కవి, రచయిత, డా. మేడపాటి ఇమ్మానుయేల్ .

**- రూ.2,700 మందుకు రూ.27,000 ఎంఆర్‌పీ ఎలా?**
**- రోగులపై భారం మోపే ధరల విధానంపై న్యాయస్థానం ప్రశ్నలు**

అమరావతి, 23 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)

క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో పోరాడుతున్న రోగులకు మందుల ధరలు మరింత భారంగా మారుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఔషధాల ధరల నియంత్రణపై చర్చకు తెరలేచింది. ముఖ్యంగా కొన్ని క్యాన్సర్ మందుల ధరల్లో భారీ వ్యత్యాసాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. క్యాన్సర్ మందుల ధరలు, జనరిక్ ఔషధాల వినియోగం, ఔషధాల ధరల నియంత్రణకు సంబంధించిన పిటిషన్లను జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారించింది. విచారణ సందర్భంగా రిటైలర్‌కు రూ.2,700కు అందుతున్న ఒక క్యాన్సర్ మందుకు రూ.27,000 ఎంఆర్‌పీ ఉండటంపై ధర్మాసనం తీవ్రంగా ప్రశ్నించింది. ఇది పది రెట్ల ధర వ్యత్యాసమని కోర్టు పేర్కొంది.మందుల ధరల నియంత్రణలో ఉన్న లోపాలను కోర్టు ప్రస్తావిస్తూ, అవసరమైన ఔషధాల ధరలను నియంత్రించే వ్యవస్థ మరింత సమర్థంగా ఉండాల్సిన అవసరాన్ని సూచించింది. ప్రస్తుతం డ్రగ్స్ (ప్రైసెస్ కంట్రోల్) ఆర్డర్ పరిధిలోకి వచ్చే మందులు, దాని పరిధికి వెలుపల ఉన్న మందుల ధరల నియంత్రణపై కూడా విచారణలో చర్చ జరిగింది.రోగులు ఖరీదైన చికిత్స కోసం ఇళ్లు, ఆస్తులు, నగలు విక్రయించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్న వాదనలపై కూడా ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వ ఆరోగ్య పథకాల ద్వారా చికిత్స పొందుతున్న సందర్భాల్లో అధిక ధరల ప్రభావం ప్రజా ధనంపైనా పడుతుందని

కోర్టు పేర్కొంది.జనరిక్ మందుల ప్రిస్క్రిప్షన్, అత్యవసర ఔషధాల ధరల నియంత్రణ, ఆసుపత్రుల ఆధ్వర్యంలోని ఫార్మసీల్లో మందుల విక్రయ విధానం వంటి అంశాలు కూడా పిటిషన్లలో లేవనెత్తబడ్డాయి. అయితే వైద్యులు లేదా ఆసుపత్రులు క్యాన్సర్ రోగులను వ్యవస్థబద్ధంగా దోచుకుంటున్నారనే ఆరోపణలు ప్రతి సందర్భంలోనూ నిర్ధారిత వాస్తవాలుగా పరిగణించలేమని, వాటిపై సంబంధిత నియంత్రణ సంస్థలు ఆధారాలతో విచారణ జరపాల్సి ఉంటుంది.క్యాన్సర్ చికిత్సలో మందుల ధరలు రోగుల కుటుంబాలపై మోయలేని ఆర్థిక భారాన్ని మోపకుండా ప్రభుత్వం, ఔషధ నియంత్రణ సంస్థలు మరింత కఠినమైన పర్యవేక్షణ చేపట్టాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. ధరల పారదర్శకత, జనరిక్ మందుల అందుబాటు, అవసరమైన ఔషధాలపై సమర్థవంతమైన ధర నియంత్రణ వంటి అంశాలపై స్పష్టమైన విధానం అవసరమని సామాజికవేత్తలు పేర్కొంటున్నారు.సామాజిక శాస్త్రవేత్త, కవి, రచయిత డా. మేడపాటి ఇమ్మానుయేల్ మాట్లాడుతూ క్యాన్సర్ రోగులపై ఆర్థిక భారం తగ్గించేలా ప్రభుత్వం కఠినమైన నిబంధనలు తీసుకురావాలని కోరారు. ప్రాణాలను కాపాడే మందులు సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఔషధాల ధరలపై సమర్థవంతమైన నియంత్రణ ఉండాలని ఆయన అన్నారు.క్యాన్సర్ మందుల ధరలపై విచారణను సుప్రీంకోర్టు సెప్టెంబర్ 29కి వాయిదా వేసింది. తదుపరి విచారణలో ఔషధాల ప్రారంభ ధర నిర్ణయం, ధర నియంత్రణ, జనరిక్ మందులపై పిటిషనర్ల అభ్యర్థనలతో పాటు సంబంధిత విధానపరమైన అంశాలపై మరింత పరిశీలన జరగనుంది.






## గణనాథునికి ప్రత్యేక పూజలు

ఐనవోలు, జై భీమ్ న్యూస్)

ఐనవోలు మండలం నరసింహులగూడెం గ్రామంలో గణనాథునికి ఐనవోలు ఎస్సై కొంక అశోక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సర్పంచ్ పోలేపల్లి శంకర్ రెడ్డి తో కలిసి ప్రజలకు వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులకు వినాయక నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని కోరారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఇబ్బందులు కలగకుండా పెద్ద శబ్దాలు చేసే డీజేలు, ఇతర వాయిద్యాలను వినియోగించవద్దని సూచించారు.

## టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన వెంకట్రాం నరసింహారెడ్డి



హైద్రాబాద్, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)

హాసన్‌పర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా నియమితులైన పింగిళి వెంకట్రాం నరసింహారెడ్డి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మహేష్ కుమార్ గౌడ్ నివాసానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పింగిళి వెంకట్రాం నరసింహారెడ్డి హనుమకొండ జిల్లాలో తనకు ఉన్న రాజకీయ, సామాజిక అనుబంధాలను టీపీసీసీ అధ్యక్షుడికి వివరించారు. గతంలో హనుమకొండ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిన కార్యక్రమాలు, పార్టీకి కష్టకాలంలో కార్యకర్తలకు అండగా నిలిచిన తీరును వివరించారు. కాంగ్రెస్ పార్టీ కోసం తాను అందించిన సేవలు, కార్యకర్తలతో తనకు ఉన్న అనుబంధం, జిల్లాలో పార్టీ బలోపేతానికి చేసిన కృషిని ప్రస్తావిస్తూ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డీసీసీబీ) చైర్మన్ పదవికి తనను పరిశీలించాలని మహేష్ కుమార్ గౌడ్‌ను పింగిళి వెంకట్రాం నరసింహారెడ్డి కోరారు. ఈ అభ్యర్థనపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించినట్లు పింగిళి వెంకట్రాం నరసింహారెడ్డి తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతులు, సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## హాసన్‌పర్తి పీఏసీఎస్‌లో రైతులకు సభ్యత్వం

**- అవసరమైన ధ్రువపత్రాలతో సభ్యత్వం పొందాలని సీఈవో శ్రీనివాస్‌రెడ్డి సూచన**

హాసన్‌పర్తి, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)

హాసన్‌పర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో సభ్యులుగా నమోదు కావాలనుకునే రైతులకు సభ్యత్వం కల్పిస్తున్నట్లు పీఏసీఎస్ హాసన్‌పర్తి సీఈవో సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆసక్తి ఉన్న రైతు సోదరులు అవసరమైన ధ్రువపత్రాలతో హాసన్‌పర్తి పీఏసీఎస్ కార్యాలయానికి హాజరై సభ్యత్వం పొందాలని ఆయన సూచించారు. సభ్యత్వం కోసం రైతు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్, 1-బీ, రైతుకు సంబంధించిన మూడు కలర్ ఫొటోలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే సభ్యత్వ రుసుముగా రూ.1,000 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అవసరమైన ధ్రువపత్రాలు, సభ్యత్వ రుసుముతో హాసన్‌పర్తి పీఏసీఎస్ బ్యాంకుకు హాజరై కార్యనిర్వాహణాధికారి సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని సంప్రదించి సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సీఈవో కోరారు.

## భారీ వర్షాల నేపథ్యంలో
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)

వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. భారీ వర్షాల సమయంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా చెరువులు, వాగులు, కాలువలు, నాలాలు, నీటి ప్రవాహ ప్రాంతాల సమీపంలోకి వెళ్లవద్దని హెచ్చరించారు. వర్షాల కారణంగా నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉన్నందున వాగులు, కాలువలు, చెరువులు దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించవద్దని తెలిపారు. అలాగే వర్షాల సమయంలో రహదారులపై నీరు నిలిచిన ప్రాంతాల్లో వాహనదారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రయాణాలు చేయకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల అవసరాల కోసం వరంగల్ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వెల్లడించారు. జిల్లాలో ఎక్కడైనా వర్షాల కారణంగా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నా, ప్రజలకు అత్యవసర సహాయం అవసరమైనా



వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని కోరారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ టోల్‌ఫ్రీ నంబర్ 18004253424 లేదా 91542 52936కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని పేర్కొన్నారు. భారీ వర్షాల సమయంలో ప్రజలు అధికారుల సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రమాదకర పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.

## వయోవృద్ధుల సాధికారిత రాష్ట్ర పురస్కారాలు
## 2026కు దరఖాస్తుల ఆహ్వానం

వరంగల్, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వయోవృద్ధుల సాధికారిత రాష్ట్ర పురస్కారాలు--2026 ప్రదానం చేయడానికి అర్హులైన వ్యక్తులు, సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వరంగల్ జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. వయోవృద్ధుల సాధికారత, సంక్షేమం కోసం విశిష్ట సేవలు అందిస్తున్న వారిని గుర్తించి పురస్కారాలకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. వ్యక్తిగత విభాగంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన సీనియర్ సిటిజన్లు దరఖాస్తు చేసుకోవచ్చు. సామాజిక సేవ, సమాజ అభివృద్ధి, విద్య, వైద్యం-ఆరోగ్య సేవలు, కళలు, సాహిత్యం-సంస్కృతి, క్రీడలు, వ్యవసాయం-అనుబంధ రంగాలు, సైన్స్, టెక్నాలజీ-ఇన్నోవేషన్, ప్రజా సేవ, పర్యావరణం, సమాజ సంక్షేమం తదితర రంగాల్లో గణనీయమైన కృషి చేసిన సీనియర్ సిటిజన్లను పరిగణనలోకి తీసుకోనున్నారు. అదేవిధంగా వయోవృద్ధుల రక్షణ, సంక్షేమం కోసం అసాధారణమైన సేవలు అందిస్తున్న వ్యక్తులు, వృద్ధుల శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్నవారు, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు విశేషంగా పనిచేస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సంస్థాగత విభాగంలో వయోవృద్ధుల సంక్షేమం, సంరక్షణ, రక్షణ, సాధికారత కోసం నిరంతర, వినూత్న, ఆదర్శప్రాయమైన సేవలు అందిస్తున్న సంస్థలు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వృద్ధుల




సంఘాలు, ఎన్జీవోలు, విద్యాసంస్థలు తదితర సంస్థలు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. పురస్కారాలకు సంబంధించిన దరఖాస్తు ఫారం, మార్గదర్శకాలను www.wdsc.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందవచ్చని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తుతో పాటు సంబంధిత ధ్రువ పత్రాలను జతచేసి సెప్టెంబర్ 26వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు వరంగల్ జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో హార్డ్ కాపీ రూపంలో సమర్పించాలని సూచించారు. అర్హులైన వ్యక్తులు, సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కోరారు.



## వర్షాల వేళ వినాయక నిమజ్జనంలో
## అప్రమత్తతే ముఖ్యం

**– ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిమజ్జనం నిర్వహించుకోవాలి: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

వర్ధన్నపేట, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)

భారీ వర్షాల నేపథ్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు వినాయక నిమజ్జన కార్యక్రమంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు సూచించారు. వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులు, సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఆయన కోరారు. వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు, కాలువలు, వాగులు, లోతైన నీటి ప్రాంతాల వద్ద నిర్వాహకులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు నీటి ప్రాంతాలకు దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనానికి వెళ్లే వాహనాల్లో పరిమితికి మించి ప్రజలను తరలించకుండా జాగ్రత్తలు పాటించాలని, వర్షాల కారణంగా రహదారులు జారుగా ఉండే అవకాశం ఉన్నందున వాహనదారులు నెమ్మదిగా, అప్రమత్తంగా ప్రయాణించాలని ఎమ్మెల్యే కోరారు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వినాయక నిమజ్జన వేడుకలు ప్రజలంతా ఐక్యంగా, ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కేఆర్ నాగరాజు ఆకాంక్షించారు. “వినాయకుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి ఇళ్లలో ఆనందం వెల్లివిరియాలి. నిమజ్జన వేడుకలు సురక్షితంగా, ప్రశాంతంగా ముగియాలి” అని ఎమ్మెల్యే అన్నారు.

## భవిష్యత్‌లో ప్రజల అవసరాలకు
## అనుగుణంగా మీ సేవ

మొదటిపేజీ తరువాయి

డెలివరీ విధానంలో భాగంగా మీ సేవ ఎగ్జిక్యూటివ్ నేరుగా ఇంటికి వచ్చి అవసరమైన సేవలను అందించనున్నారు. జనన, మరణ ధృవీ కరణ పత్రాలు, ఆదాయ, కుల, నివాస ధృవీకరణ పత్రాలు, ఈసీ కాపీ లు, పోలీస్ శాఖ సేవలు, ఐజీఆర్ఎస్ రిజిస్ట్రేషన్లు తదితర కీలక పౌర సేవలను ఇంటి వద్దకే అందించనున్నారు. ఇందుకోసం 70 మందికి పైగా మీ సేవ ఏజెంట్లు.. వీఎల్ఈలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. తొలి దశలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసి.. అనంతరం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు సేవలను విస్తరించనున్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు అనుకూలమైన ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ముందుకు సాగుతున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem
గురువారం 24- 09- 2026
www.jaibheemtv.com
5

## యువతలో హెచ్ఐవీ - ఎయిడ్స్‌పై

# అవగాహనకు 5కే రెడ్ రన్

**- హెచ్ఐవీ/ఎస్టీఐ రహిత తరం కోసం యువతకు పిలుపు - కమిషనర్ రాహుల్ మీనా**

**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 23(జై భీమ్ న్యూస్)**

హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై యువతలో అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో “హెచ్ఐవీ/ఎస్టీఐ రహిత తరం కోసం యువత” అనే నినాదంతో రాజమహేంద్రవరంలో బుధవారం 5కే రెడ్ రన్‌ను ఘనంగా నిర్వహించారు. వై జంక్షన్ నుంచి ఇస్కాన్ టెంపుల్ వరకు జరిగిన ఈ అవగాహన పరుగులో సుమారు 300 మంది విద్యార్థులు, యువ క్రీడాకారులు, అధికారులు, శారీరక విద్యా అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా ముఖ్య అతిథిగా హాజరై 5కే రెడ్ రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటిస్తూ హెచ్ఐవీ, ఎస్టీఐల నివారణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. హెచ్ఐవీపై సమాజంలో ఉన్న అపోహలు, వివక్షను తొలగించడంలో యువత చురుకైన పాత్ర పోషించాలని, అవగాహన సందేశాన్ని తమ కుటుంబాలు, స్నేహితులు, సమాజంలోని ఇతర వర్గాలకు చేరేలా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, యువ క్రీడాకారులు, అధికారులు, శారీరక విద్యా అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను అభినందించారు. జిల్లా కుష్టు, ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ ఎన్. వసుంధర మాట్లాడుతూ హెచఐవీ సోకినంత మాత్రాన భయపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచిత హెచ్ఐవీ పరీక్షలు, కౌన్సెలింగ్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హెచ్ఐవీ నిర్ధారణ అయిన వారికి ఏఆర్‌టీ కేంద్రాల ద్వారా ఉచితంగా మందులు అందిస్తున్నామని, మందులను క్రమం తప్పకుండా వినియోగించడం ద్వారా వైరస్‌ను నియంత్రణలో ఉంచుకుని ఆరోగ్యంగా జీవించవచ్చని వివరించారు. హెచ్ఐవీ వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని,

కళాశాలల్లోని రెడ్ రిబ్బన్ క్లబ్‌లలో విద్యార్థులు చురుకుగా భాగస్వాములు కావాలని ఆమె కోరారు. జిల్లా కుష్టు, ఎయిడ్స్, క్షయ నివారణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి డి.ఎం.ఎం. శేషగిరి, జిల్లా ఇంటర్మీడియట్ విద్య ప్రాంతీయ అధికారి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వినూత్న, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్/ఎన్‌సీసీ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవి తేజ, జిల్లా ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ బృందం సభ్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, శారీరక విద్యా అధ్యాపకులు, ఇంటర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులు, యువ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని 5కే రెడ్ రన్‌ను విజయవంతం చేశారు. పురుషుల విభాగంలో ఏఎల్ అమీర్ కళాశాలకు చెందిన కె. హేమంత్ ప్రథమ బహుమతి, ప్రభుత్వ కళాశాల రాజమహేంద్రవరానికి చెందిన కె. మణికంఠ ద్వితీయ బహుమతి సాధించారు. మహిళల విభాగంలో ఏఎల్ అమీర్ కళాశాలకు చెందిన ఎం. అనుపమ ప్రథమ బహుమతి, విజయదుర్గ కళాశాలకు చెందిన ఎస్.మహాలక్ష్మి ద్వితీయ బహుమతి సాధించారు.









## హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను కలిసిన న్యాయవాదులు

**కర్నూలు లీగల్, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్‌ను ఏర్పాటు చేయాలంటూ కర్నూలు న్యాయవాదులు అమరా వతిలో హైకోర్టు ప్రధా న న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్‌కు విజ్ఞప్తి చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సోమవారం ఇచ్చిన అపాయింట్ మెంటు మేరకు కర్నూలు న్యాయవాదుల బృందం అమరావతికి వెళ్లి రాష్ట్ర హైకోర్టులో చీఫ్ జస్టిస్‌ను కలిశారు. గత 30సంవత్స రాలుగా భౌగోళికంగా కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేసేందుకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ కర్నూలు వివక్షతకు గురవుతూ ఉందని వారు ప్రధాన న్యాయమూర్తికి ఒక వినతి పత్రం ఇచ్చారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ తప్ప తాము ఏ ఇతర ప్రత్యామ్నాయాన్ని అంగీకరించలేమని అన్నారు. దీనిపై చీఫ్ జస్టిస్ స్పందిస్తూ కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలియ జేశారని న్యాయవాదులు తెలిపారు. చీఫ్ జస్ట్?సను కలిసిన వారిలో కర్నూలు బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు బి.చంద్రుడు, ప్రధాన కార్యదర్శి మహేశ్వరరెడ్డి, సీనియర్ న్యాయవాదులు ఏ. రామ సుబ్బారెడ్డి, వై. జయరాజు, సి. నాగేంద్ర నాథ్, ఎస్. చాం ద్‌బాషా, కే. ఓంకార్‌లతో పాటు హైకోర్టు అడ్వకేట్లు కూడా ఉన్నారు.

## కమలాపూర్‌లో సీబీనాట్ యంత్రం ఏర్పాటుకు పరిశీలన

**- టీబీ నిర్ధారణ పరీక్షలను వేగవంతం చేయడమే లక్ష్యం**

**కమలాపూర్, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

క్షయ వ్యాధి (టీబీ) నిర్ధారణ పరీక్షలను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు కమలాపూర్ ఆరోగ్య కేంద్రంలో సీబీనాట్ యంత్రాన్ని ఏర్పాటు చేయడానికి అధికారులు పరిశీలన చేపట్టారు. హనుమకొండ ఇన్‌చార్జ్ డీటీసీఓ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్‌రెడ్డి, సీహెచ్ఓ మాధవరెడ్డి కమలాపూర్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. సీబీనాట్ యంత్రం ఏర్పాటుకు అవసరమైన ప్రత్యేక గది, విద్యుత్ సౌకర్యం, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. టీబీ అనుమానితులకు వీలైనంత త్వరగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి సకాలంలో చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. సీబీనాట్ పరీక్షా సౌకర్యం అందుబాటులోకి వస్తే టీబీ అనుమానితుల నమూనాలను వేగంగా పరీక్షించి, వ్యాధి నిర్ధారణలో జాప్యాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రజలు టీబీ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. అనంతరం గణేష్ నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన వైద్య, ఆరోగ్య, పారిశుధ్య ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, పారిశుద్ధ్య సిబ్బంది, అత్యవసర మందులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ చందు నాయక్, పీ.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, హెల్త్ సూపర్‌వైజర్ అమృత, పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ రమ్యతో పాటు ఇతర వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. “టీబీ రహిత సమాజం కోసం సకాలంలో నిర్ధారణ - సమర్థవంతమైన చికిత్స” అనే లక్ష్యంతో ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు చర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



## ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి..

## భూమిపూజ చేసిన సీఎం చంద్రబాబు

**అమరావతి, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సేవలు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర రాజధాని అమరావతిలోని తుళ్లూరు మండంలోని అబ్బరాజుపాలెంలో ఆసుపత్రి భవన నిర్మాణానికి ముఖ్య మంత్రి భూమిపూజ చేశారు. ఈ మేరకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.12 ఎకరాల్లో నిర్మించనున్న ఈ ఆసుపత్రిలో పరిశోధనా కేంద్రంతో పాటు.. గ్లోబల్ స్థాయిలో క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.ఏడాదికి 3లక్షల మందికి వైద్యం అందించగలిగేలా ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రపంచం మెచ్చే నగరంగా అమరావతిని నిర్మిస్తాం.. గ్రీన్ ఎనర్జీ సిటీగా అమరావతిని తీర్చిదిద్దుతాం.. రాజధానిని హెల్త్‌కేర్ హబ్‌గా మార్చుతాం. స్టార్టప్‌ల ఏర్పాటు కోసం 21 కంపెనీలు ముందుకొచ్చాయి. ఏఐ, డేటా సెంటర్, క్వాంటమ్, డీప్ టెక్నాలజీలు రాష్ట్రానికి రాబోతున్నాయి. స్పోర్ట్స్ సిటీ, ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేయనున్నాం. రాజధానిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేస్తూ.. రూ.60 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. కర్నూలులో ఇప్పటికే అన్నీ రకాల డ్రోన్లు తయారవుతున్నాయి. అనేక విద్యాసంస్థలు రాష్ట్రంలో అందుబాటులోకి వచ్చాయి. రాష్ట్ర యువత ఈ సదవకాశాలను వినియోగించుకుని సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.



## తీవ్ర వాయుగుండం ప్రభావంపై సీఎం అత్యవసర సమీక్ష

**అమరావతి, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

తీవ్ర వాయుగుండం నేపథ్యంలో సీఎం చంద్రబాబునాయుడు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అలర్ట్‌గా ఉండాలని అధికారులను సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంపై బుధవారం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యవసర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉన్నందున జిల్లా యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. వర్షాలు, ఈదురు గాలులు, వరదలు వంటి ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, అధికారులను ఆదేశించారు.గంటకు 85 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఈ మేరకు కలెక్టర్లు, క్షేత్రస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. నదులు, వాగులు, వంకల్లో ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షించాలని, రిజర్వాయర్లలో నీటి నిల్వలకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో ాణ=ఖీ బృందాలను రెడీగా ఉంచాలని, ఆకస్మిక వరదలు సంభవించే ప్రాంతాల్లోని ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు.పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ వాయుగుండం బుధవారం రాత్రికి ఉత్త ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరంలో విశాఖపట్నం గోపాల్‌పూర్ మధ్య తీరం దాటుతుందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌తో పాటు, తెలంగాణలోకూడా విస్తారంగా వర్షాలు పడనున్నాయి. ఈ మేరకు చాలా జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు కూడా ప్రకటించడ జరిగింది. ఏపీలోని అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లోని పాఠశాలలు మూతబడ్డాయి. అలాగే ఈ వర్షాల్లో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల వాళ్లు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలకు తెలియజేశారు.





## వందేభారత్ రైలులో

# అగ్నిప్రమాదం..

**విజయవాడ, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

స్థానిక రైల్వేస్టేషన్‌లో నర్సాపూర్ నుంచి చెన్నై వెళ్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులోని సీ4 కోచ్‌లో బుధవారం అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో ఆందోళనకు గురైన ప్రయాణికులు వెంటనే రైల్వే కోచ్ నుంచి దిగిపోయారు. రైల్వేస్టేషన్ సిబ్బంది వెంటనే స్పందించి.. మంటలను అదుపు చేశారు. దీంతో ప్రమాదం తప్పినట్లు అయింది. విజయవాడ రైల్వేస్టేషన్‌లో వందే భారత్ రైలులో జరిగిన ఈ అగ్నిప్రమాద ఘటనపై రైల్వేశాఖ వివరణ ఇచ్చింది. ఈరోజు సాయంత్రం 5 గంటలకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (20678) విజయవాడ చేరుకుందని తెలిపింది. అదే సమయంలో సీ4 కోచ్‌లో హాట్ యాక్సిల్ ఉన్నట్లు సిబ్బంది గుర్తించారని వివరించింది.రైల్వే సిబ్బంది వెంటనే ఆ కోచ్ వద్దకు చేరుకున్నారు. సాంకేతిక, భద్రతా బృందాలను అప్రమత్తం చేసి.. తక్షణం అవసరమైన చర్యలు చేపట్టారని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ రైలు ప్రయాణికులకు వేచి ఉండే సౌకర్యం, తాగునీరు, ఆహారంతోపాటు సహాయం కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామంది. ఈ ప్రయాణికుల కోసం ప్రత్యామ్నాయ రైలు ఏర్పాటు చేశామని వివరించింది. ఈ అంశాన్ని రైల్వే అధికారులు పర్యవేక్షిస్తున్నారని చెప్పింది. అలాగే ప్రయాణికులకు అవసరమైన సహాయక చర్యలు అందిస్తున్నారని రైల్వే శాఖ పేర్కొంది.

## సీపీఎస్ - ఓపీఎస్ సమస్య పరిష్కారానికి

# టీజీఓల కీలక భరోసా



**- ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగులు, అధ్యాపకుల సమస్యలపై సమన్వయంతో ముందడుగు**

**హైద్రబాద్, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యల పరిష్కారానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు మంగళవారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం రాష్ట్ర నాయకులు, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగులు, అధ్యాపకుల ప్రతినిధుల మధ్య సార్థకమైన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎలూరి శ్రీనివాస రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం మల్లేశం, బి. వెంకటయ్య, డాక్టర్ రామారావు పాల్గొన్నారు. అలాగే సంఘం, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన నాయకులు డాక్టర్ గండూరి వెంకట్, ఎం.బి. కృష్ణ యాదవ్, డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు, అబ్దుల్ ఖాదీర్ ఖాన్, అక్బర్ బేగ్, కుమార్ బి. తదితరులు పాల్గొని ఉద్యోగులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ప్రధానంగా ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగులు, అధ్యాపకులకు సంబంధించిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం, పాత పెన్షన్ పథకం అంశంపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, సంబంధిత ప్రభుత్వ శాఖలు, అధికారులతో జరపాల్సిన చర్చలపై నాయకులు సమగ్రంగా చర్చించారు. పెన్షన్ పథకానికి సంబంధించిన సమస్యతో పాటు ఉద్యోగులు, అధ్యాపకుల సంక్షేమానికి సంబంధించిన ఇతర అంశాలను కూడా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. ఉద్యోగులు, అధ్యాపకుల న్యాయబద్ధమైన ప్రయోజనాల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం నాయకత్వం హామీ ఇచ్చింది. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం నాయకత్వం, విశ్వవిద్యాలయ ఉద్యోగులు, అధ్యాపకుల ప్రతినిధులు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సంబంధిత ప్రభుత్వ శాఖలు, అధికారులతో సంప్రదింపులు కొనసాగిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.



## ఏపీలో డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణకు ఆదేశాలివ్వాలి

- గవర్నర్‌కు వైసీపీ ఫిర్యాదు

**అమరావతి, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

ఏపీలో జరిగిన డీఎస్సీ-2025 ఉద్యోగ నియమకాల్లో జరిగిన అక్రమాలపై ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కలిసి ఫిర్యాదు చేశారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐచే విచారణ జరిపించాలని కోరారు. అదేశిదంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( శాప్) కార్యాలయం వద్ద వైసీపీ నాయకులపై దాడి గురించి కూడా ఫిర్యాదు చేశారు.అంతకు ముందు గ్రేటర్ విశాఖపట్నం నాయకులతో తాడేపల్లిలోని పార్టీకార్యాలయంలో సమావేశమయ్యారు. చంద్రబాబు ప్రభుత్వం అన్ని వర్గాలకు చేస్తున్న మోసాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. వైసీపీ హయాంలో ప్రజలకు జరిగిన మేలును గుర్తు చేయాలని సూచించారు. విశాఖ తాగునీటి సమస్యను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అదేవిధంగా విశాఖలో తన కుటుంబ సభ్యులకు అప్పనంగా అప్పగిస్తున్న ప్రభుత్వ భూములపై అలుపెరగని పోరాటం చేయాలని హితబోధ చేశారు.కూటమి పాలనలో జరుగుతున్న అవినీతి ఏ స్థాయికి వెళ్లిందో చెప్పడానికి డీఎస్సీ వ్యవహారమే ఒక నిదర్శనమని పేర్కొన్నారు. అన్యాయానికి పాల్పడుతున్న పోలీసుల వివరాలను డిజిటల్ డైరీలో నమోదు చేయాలని, అధికారంలోకి వచ్చిన తరువాత ఆ డైరీని ఓపెన్ చేస్తామని అన్నారు. టోపీపై ఉండే సింహాలకు మాత్రే తలవంచాలని, చంద్రబాబుకు కాదని పోలీసులకు సూచించారు.

## ఏపీలో కుండపోత వర్షాలు..



**అమరావతి, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

ఏపీలో ఇప్పటికే కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. మరోవైపు వాతావరణ విభాగం అధికారులు తుఫాను హెచ్చ రికలు చేశారు. దాంతో ప్రభుత్వం ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల్లో విద్యాసంస్థలకు ఇవాల (బుధవారం) సెలవు ప్రకటి ంచింది. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. వాతావరణ శాఖ సూచనల మేరకు జిల్లా యంత్రాంగాలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రపంచ పటాలు పరిశీలించండికాగా, వాయవ్య బంగాళాఖా తంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర తుపానుగా బలపడింది. ఇది ఈ రోజు రాత్రికి ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల మధ్య, విశాఖపట్నం-గోపాల్‌పూర్ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తున్నది. ఈ ప్రభావంతో అల్లూరి సీతారామరాజు (ఏఎస్ఆర్), పార్వతీపు రం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు.ఈ ఆరు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ కూడా జారీ చేసింది. బుధ, గురు వారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఉత్తరాంధ్రలో ఆకస్మిక వరదలు సంభవించవచ్చని హెచ్చరించింది. తీరం వెంబడి గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని తెలిపింది. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీచేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని మంత్రి లోకేశ్ సూచించారు. ఇప్పటికే ఉత్తరాంధ్రలోని పలు ప్రాంతాల్లో వర్షాలు ప్రారంభం కాగా.. కోస్తాంధ్ర, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉన్నది.

# వర్షం కురిసినా.. విధి ఆగలేదు!

- భారీ వృక్షాన్ని తొలగించిన హసన్‌పర్తి పోలీసులు

**హసన్ పర్తి, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

ప్రజల రక్షణే తమ ప్రధాన బాధ్యతగా భావిస్తూ హసన్‌పర్తి పోలీసులు మరోసారి కర్తవ్యనిబద్ధతను చాటుకున్నారు. గణేష్ నిమజ్జన బందోబస్తు విధుల్లో తీరిక లేకుండా ఉన్నప్పటికీ, అత్యవసర పరిస్థితిలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా వెంటనే స్పందించి రహదారిపై కూలిన భారీ వృక్షాన్ని తొలగించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. బుధవారం హనుమకొండ జిల్లాలో కురిసిన భారీ వర్షంతో పాటు వీచిన ఈదురుగాలుల కారణంగా ఎన్‌హెచ్--563 హనుమకొండ -కరీంనగర్ ప్రధాన రహదారిపై భారీ వేప చెట్టు ఒక్కసారిగా కూలిపోయింది. చెట్టు భారీగా ఉండటంతో రహదారికి అడ్డంగా పడిపోయి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారి కావడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం పోలీసుల దృష్టికి వచ్చిన వెంటనే హసన్‌పర్తి పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఏ. మహేందర్ ఆధ్వర్యంలోని పోలీస్ సిబ్బంది తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆ సమయంలో గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి బందోబస్తు విధుల్లో పోలీసులు నిమగ్నమై ఉన్నప్పటికీ, రహదారిపై ఏర్పడిన పరిస్థితిని అత్యవసరంగా పరిగణించి సహాయక చర్యలకు శ్రీకారం చుట్టారు. వర్షం కురుస్తున్నా, రహదారిపై వాహనాల రద్దీ ఉన్నా పోలీసులు వెనుకడుగు వేయకుండా రంగంలోకి దిగారు. రహదారికి అడ్డంగా పడిన భారీ వృక్షం కొమ్మలను కత్తిరిస్తూ దశలవారీగా తొలగించారు. చెట్టు కొమ్మలు, ఇతర అవరోధాలను రహదారి నుంచి పక్కకు తరలించి వాహనాలు సురక్షితంగా వెళ్లేందుకు మార్గాన్ని సిద్ధం చేశారు. అదే సమయంలో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ పరిస్థితిని పర్యవేక్షించారు. పోలీసుల సమయస్ఫూర్తి, సమన్వయంతో చేపట్టిన చర్యల కారణంగా కొద్దిసేపటికే రహదారిపై ఏర్పడిన అడ్డంకి పూర్తిగా తొలగిపోయింది. అనంతరం హనుమకొండ--కరీంనగర్ మార్గంలో వాహనాల రాకపోకలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి. దీంతో ప్రయాణికులు, వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. నిమజ్జన బందోబస్తు వంటి కీలక విధుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు అత్యవసర పరిస్థితి ఎదురైన సమయంలో వెంటనే స్పందించడం పట్ల స్థానికులు, వాహనదారులు హసన్‌పర్తి పోలీసులను అభినందించారు. విధి నిర్వహణతో పాటు ప్రజలకు అవసరమైన సమయంలో సహాయక చర్యలు చేపట్టడం ద్వారా పోలీసులు తమ మానవత్వాన్ని, కర్తవ్యనిబద్ధతను



చాటుకున్నారని పలువురు పేర్కొన్నారు. ప్రజల భద్రతకు ఎలాంటి ముప్పు ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడం పోలీసుల బాధ్యతలో కీలకమని ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది. ఇన్‌స్పెక్టర్ ఏ. మహేందర్ నాయకత్వంలో హసన్‌పర్తి పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి రహదారిని సకాలంలో క్లియర్ చేయడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా నివారించగలిగారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ విధి నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టిన హసన్‌పర్తి పోలీస్ సిబ్బందిని స్థానిక ప్రజలు, వాహనదారులు అభినందించారు. ప్రజల రక్షణ, భద్రత విషయంలో ఎలాంటి పరిస్థితుల్లోనైనా పోలీసులు అందుబాటులో ఉంటారనే సందేశాన్ని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది.

# అమరావతి అభివృద్ధికి భారీ నిధులు

**అమరావతి, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో నాలుగు ప్రధాన సిటీల్లో కొత్తగా పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేసేందుకు ఏపీ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి కోసం రూ.2,850 కోట్లకు పైగా నిధుల అంచనా ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన అమరావతి సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. మంత్రివర్గ సమావేశంలో అమరావతి రాజధాని మౌలిక వసతుల విస్తరణ, శాంతిభద్రతల పరిరక్షణ, ఐటీ, క్వాంటం టెక్నాలజీ రంగాలలో భారీ పెట్టుబడుల ప్రోత్సాహకాలతో కూడిన దాదాపు 60కి పైగా అజెండా అంశాలపై కేబినెట్ చర్చించింది. ఈ క్రమంలో రాష్ట్రంలో పెరుగుతున్న నగరీకరణ, సెక్యూరిటీ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాలుగు ప్రధాన సిటీల్లో కొత్తగా పోలీస్ కమిషనర్ ఆఫీసులను ఏర్పాటు చేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ మేరకు రాజమండ్రి, గుంటూరు, తిరుపతి, కర్నూలు కేంద్రాలుగా వీటిని ఏర్పాటు చేయనున్నారు.

**రాజధాని అమరావతికి నిధులు..**

అదేవిధంగా రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధిపై కేబినెట్ సమావేశంలో చర్చించారు. అమరావతి పరిధిలోని గ్రామాల్లో రూ.1548 కోట్లతో మౌలిక వసతుల పనులకు మంత్రివర్గం ఆమోదించింది. దీంతోపాటు అమరావతి



ఇన్‌ఫ్రా పనులకు అదనంగా రూ.644.98 కోట్లు, అసెంబ్లీ బిల్డింగ్ స్పైర్, రూఫ్, లిఫ్ట్ పనులకు రూ.661 కోట్లు కేటాయించేందుకు కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు.ఏపీ కేబినెట్ సమావేశానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరుకావడం చర్చనీయాంశమైంది. ఎందుకంటే ఆయన గత నాలుగు కేబినెట్ మీటింగ్‌లకు హాజరుకాలేదు. ఈ సమావేశానికి హాజరు కావడం రాజకీయంగా చాలా ప్రాధాన్యతను సంతరించుకుంది. నిజానికి పవన్ కళ్యాణ్ అనారోగ్య కారణాలతో కేబినెట్ సమావేశాలకు దూరంగా ఉన్నారు. చికిత్స కోసం ఆయన కేరళ వెళ్లారు. ఇటీవలె తిరిగి రాష్ట్రానికి చేరుకున్నారు. తన ఆరోగ్యం కుదుటపడడంతో ఈ కేబినెట్ సమావేశానికి హాజరయ్యారు. అయితే పవన్ కళ్యాణ్ గత నాలుగు కేబినెట్ మీటింగ్‌లకు హాజరుకాకపోవడంపై రకరకాల ఊహాగానాలు వెలువడ్డాయి.

# ముగిసిన తిరుమల సాలకట్ల బ్రహ్మోత్సవాలు











**తిరుమల , సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిశాయి. తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలకు ముగింపుగా చివరి రోజున బుధవారం శ్రీవారి పుష్కరిణిలో చక్రస్నానం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భక్తులు పాల్గొని పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించా రు.తెల్లవారుజామున 3 నుంచి 6 గంటల వరకు స్వామి వారికి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 6 నుంచి 9 గంటల మధ్య భూవరాహస్వామివారి ఆలయ ముఖమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయ ప్పస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరు మంజనం వైఖానస ఆగమోక్తంగా నిర్వహించారు. విష్వక్సేనా రాధన, పుణ్యాహవచనం, ముఖప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్రచామరాది రాజోపచారాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాలు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో శంఖనిధి, పద్మనిధి, సహస్ర ధార, కుంభధారణల ద్వారా అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, పలు వురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు డా. ఎ. శరత్, ప్రభల గోపీనాథ్, సీవీ ఎస్వో కే.వి. మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, టీటీడీ సీఈ మనోహరం, ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్, శ్రీవారి సేవకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## విజయవాడ సాయికృష్ణ మృతి కేసులో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు..

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

విజయవాడకు చెంది గాదె సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో సుప్రీం కోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. సాయికృష్ణ కేసులో రాష్ట్ర డీజీపీ, విజయవాడ పోలీస్ కమిషనర్లపై చర్యలు తీసుకోవాలంటూ వైసీపీ ఎంపీ గురుమూర్తి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇవాళ విచారణ జరిపిన సుప్రీం కోర్టు ధర్మాసనం హైకోర్టులో విచారణపైస్టే విధించింది. సాయికృష్ణకు సంబంధించి ఏపీ హైకోర్టులో దాఖలైన పిటిషన్లు అన్నింటినీ సుప్రీంకోర్టుకు బదిలీ చేయాలని ఆదేశించింది. ఈ కేసు వివరాలను సీల్డ్ కవర్‌లో సెప్టెంబర్ 30లోగా సుప్రీం కోర్టుకు అందజేయాలని ఆదేశించింది. ప్రతివాదులందరకీ నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను అక్టోబర్ 12వ తేదీకి వాయిదా వేసింది.ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. పోలీస్ స్టేషన్‌లో సీసీటీవీలు ఎలా పనిచేయకుండా ఉంటాయి? ఎందుకు మాయం అయ్యాయి? అంటూప్రశ్నించింది. సాయికృష్ణ తల్లి మే 28నే డీజీపీకి ఫిర్యాదు చేసినా జూన్ 19 వరకు ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని గుర్తు చేసింది. సాయికృష్ణ అదృశ్యం గురించి సమాచారం వచ్చిన వెంటనే చర్యలు తీసుకోకుండా ఎందుకు ఆలస్యం చేశారని ప్రశ్నించారు. సాయికృష్ణను అదుపులోకి తీసుకున్న విషయం రాష్ట్రం అంగీకరిస్తోందని.. కానీ మృతదేహం ఇప్పటికీ లభించలేదని వ్యాఖ్యానించింది. తీసుకెళ్లిన తర్వాత ఎక్కడికి వెళ్లాడు? మృతదేహం ఏమైంది? అంటూ ప్రశ్నించింది.సాయికృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకున్న తర్వాత మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచలేదని పిటిషనర్ వైఎస్సార్‌సీపీ ఎంపీ గురుమూర్తి తరఫున సీనియర్ లాయర్ నిఖిల్ గోయల్ వాదనలు వినిపించారు. హత్య చేసి మృతదేహాన్ని కాల్చివేశారని కుటుంబ ఆరోపణలు ఉన్నాయని.. టాస్క్ ఫోర్స్ బృందం నాన్-బెయిలబుల్ వారెంట్ పేరిట అదుపులోకి తీసుకుందని.. ఉన్నతాధికారుల ప్రమేయం ఉందని వాదనలు వినిపించారు. పోలీస్ స్టేషన్‌లో మే 1 నుంచి జూన్ 1 వరకు సీసీటీవీ రికార్డులు తొలగించారని కోర్టుకు తెలిపారు.ఈ కేసులో ఏడుగురు నిందితులను అరెస్టు చేశామని.. చార్జ్‌షీట్ దాఖలైందని సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించారు. కేవలం కిందిస్థాయి అధికారులపైనే చర్యలా.. ఉన్నతాధికారుల బాధ్యత ఏమైంది? అని ధర్మాసనం ప్రశ్నించింది. సాయికృష్ణ తల్లి హేబియస్ కార్పస్ పిటిషన్‌పై పలుమార్లు వాయిదాలు వేలయడం.. సీబీఐ దర్యాప్తు కోరిన దరఖాస్తుపైనా ఆలస్యం చేయడంపై -- ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. అయితే ఈ కేసులో సీబీఐని కూడా పక్షంగా చేర్చాలన్న విజ్ఞప్తిపై నిర్ణయం తీసుకోలేదు.. ఈ అంశాన్ని తదుపరి విచారణలో పరిశీలిస్తామని తెలిపింది. పోలీసు కస్టడీలో అదృశ్యం, ఆలస్యంగా ఎఫ్ఐఆర్, సీసీటీవీ ఆధారాలు లేకపోవడం వంటి అంశాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని.. సమగ్రంగా పరిశీలించాల్సి ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది.

# సంకరజాతికి ‘వంకర’ బుద్ధి..?

- కేయూలో ఒక బ్రోకర్ అధ్యాపకుడు జర్నలిస్టులను బూతులు తిట్టిస్తున్నాడు.
- అవినీతికి జాతిని అంటగడుతున్నాడు.
- మహిళను వేధించి జైలుకు వెళ్లి వచ్చిన సంగతిని మర్చిపోతున్నాడు.
- జై భీమ్ పత్రిక పై అడ్డగోలు నిందలు వేస్తూ వార్తలు రాస్తున్న బ్రోకర్ గాడు ఎవడు.
- రహస్య నెంబర్లతో రాక్షసుడిలా ప్రవర్తిస్తున్నాడు.
- వయసు పెరిగిన బుద్ధి మాత్రం జంతుబుద్ధి.
- మతం పిచ్చి ముసుగులో విశ్వవిద్యాలయాన్ని పాడు చేస్తున్నాడు.
- ఎస్సీలపై విపరీతమైన దాడులు చేస్తున్నాడు.
- నెంబర్ వన్ అవినీతిపరుడు నెంబర్ వన్ అక్రమార్కుడు వీడే.
- జై భీమ్ జోలికొస్తే పాదరక్షలతో బుద్ధి చెప్పాల్సి వస్తుంది.




**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**
తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా జాతీయ స్థాయిలో జై భీమ్ దినపత్రికతో పాటు జై భీమ్ టీవీకి ఒక ప్రత్యేకమైన ఆదరణ ఉందని దానిని కాపాడుకోవడం కోసం జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ఎంతో కష్టపడి సంస్థాను నడిపిస్తున్నాడని దానికి తోడు తన సంస్థ ప్రతినిధులు వార్తలు రాసే క్రమంలో గాని వార్తలు సేకరించే క్రమంలో గాని క్రమశిక్షణతో పని చేయడమే కాకుండా ఒళ్ళు దగ్గర పెట్టుకొని విధులు నిర్వహిస్తారని సంగతి కొత్తేమి కాదని తెలుగు ప్రజలకు అట్టి విషయాలు ఎప్పటికీ సుపరిచితమైనవే ననే భావన ప్రజల్లో ఎక్కువగా కలదు. కాకతీయ విశ్వవిద్యాలయంలో అధ్యాపకునిగా పని చేస్తున్న ఒక బ్రోకర్ గాడు జై భీమ్ దినపత్రికపై ఎస్సీల పత్రిక అంటూ తన అక్కాసు వెల్లగక్కడనే కాకుండా సమయ సందర్భాల్లోజై భీమ్ చైర్మన్‌పై జై భీమ్ పత్రికపై,జై భీమ్ ప్రతినిధులపై స్క్రిప్టులు రాస్తూ వేరే పేపర్లలో రాస్తూ,రాయిస్తూ వాటిని సోషల్ మీడియాలో పోస్టు చేయడమే కాకుండా అధికారులకు వాట్సప్ గ్రూపులలో పంపిస్తూ రహస్య నెంబర్లను వాడుతూ విశ్వవిద్యాలయ అధికారులను విధులు నిర్వహించకుండా తీవ్రంగా బెదిరింపులకు పాల్పడే విధంగా చేస్తున్నాడని విశ్వవిద్యాలయ సమాజం చాలా సందర్భంలో వాడిని హెచ్చరించడం జరిగింది. ఈ మధ్యకాలంలో పెద్ద ఎత్తున అనుమానాలతో కూడిన ఆధారాలు బయట పడుతున్నప్పటికిని కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉన్నత అధికారులు కేవలం విశ్వవిద్యాలయాన్ని నాశనం చేయడం కోసమే అలాంటి వాడిని పెంచి పోషిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. విద్యార్థి సంఘాలను అధ్యాపక సంఘాలను అధికార సంఘాలను అకుట్ సంఘాలను అధికార పదవులలో కొనసాగుతున్న మహిళలను భయంకరంగా అవమాన పరుస్తూ నిందలు వేస్తూ వాటిని పేపర్లలో రాస్తూ వాని జంతుబుద్ధిని నిరూపించుకుంటున్నాడని విశ్వవిద్యాలయంలో ఉద్యోగ ధర్మాన్ని అధికార ధర్మాన్ని అడ్డం పెట్టుకొని లెక్కలేనంత అవినీతి సొమ్మును సంపాదించుకున్నాడని అవన్నీ బయటికి రాకుండా ఉండడం కోసం అందరిని బెదిరించుకు బతుకుతున్నాడని ముఖ్యంగా మహిళల పట్ల తీవ్రమైన బెదిరింపులకు పాల్పడుతూ కొంతమంది వ్యక్తులను తయారు చేసుకొని వాళ్ళ పైకి ఉసిగోలుపడమే కాకుండా యూనివర్సిటీలో తనేం చేసినా చెల్లుబాటు అవుతుందని విర్రవీగడానికి ప్రధాన కారణం విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు సదరు వ్యక్తి ఎన్ని అరాచకాలు ఎన్ని అక్రమాలు ఎన్ని దౌర్జన్యాలు మహిళల పట్ల దాడులు ప్రధాన సందర్భాల్లో అవినీతికి పాల్పడినప్పటికి సరైన రీతిలో కట్టడి చేయకుండా పట్టించుకోకపోకుండడం వల్లనే ఇలా రెచ్చిపోతున్నాడని విపరీతమైన విమర్శలు రావడానికి విశ్వవిద్యాలయ అధికారులు అలాంటోడి క్రియలను చూసి కూడా సాధారణంగా చూస్తూ కొట్టిపారేస్తున్నారు. సదరు వ్యక్తి వేధింపుల నుండి విశ్వవిద్యాలయాన్ని కాపాడాలంటే కఠినంగా శిక్షించడం ఒక్కటే మార్గమని విశ్వవిద్యాలయ సమాజం భావిస్తుంది. జై భీమ్ పత్రిక పై అపనిందలు వేసిన జై భీమ్ పత్రికను హీనంగా సమాజానికి చూపించాలని చూసిన, జై భీమ్ పత్రికపై కారు కూతలు కచరారా తలు రాసిన వాదరక్షలతో ముఖం శుద్ధి చేయాల్సి వస్తుందని జై భీమ్ పత్రిక యాజమాన్యం తరఫున హెచ్చరించడమైనది. ప్రతి మనిషికి వయసు పెరిగిన కొద్దీ గౌరవాన్ని పెంచుకోవాలి కానీ వయసు పెరిగిన కొద్ది రాక్షసుడి పనులకు ఎగబడద్దని హెచ్చరించడమైనది. అవినీతి అక్రమాలు ఒక కులానికి సంబందించిన ఒక మతానికి సంబంధించిన ఒక జాతికి సంబంధించినవి ఒక వర్గానికి సంబంధించిన చూడకూడదని ఎంతటోడైన అవినీతి అక్రమాలకు పాల్పడినప్పుడు సమాజం దృష్టిలో తలవంచక తప్పదని మరొక్కసారి హెచ్చరించడమైనది.



## సెన్సెక్స్ 330, నిఫ్టీ 85 పాయింట్ల పతనం

**బిజినెస్,సెప్టెంబర్23, జై భీమ్ న్యూస్ :**
దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు బలపడటం, ఇంధన ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ ఐటీ, ఆర్థిక, క్యాపిటల్ గూడ్స్ రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడంతో సూచీల పతనానికి ఆజ్యం పోశాయి. ఒక దశలో 400 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 329.91 పాయింట్లు కోల్పోయి 74,529.08 వద్ద ముగిసింది.డెరివేటివ్స్ ట్రేడ్ చేయి.మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం 85.30 పాయింట్లు పతనం చెంది 23,329 పాయింట్ల వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లు ఆశాజనకంగా ఉండటం, క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దేశీయ సెంటిమెంట్ నిరాశావాదంగా ఉండటం సూచీల పతనానికి ఆజ్యంపోశాయని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

## రూ.1.55 లక్షల దిగువకు పడిపోయింది.

**బిజినెస్,సెప్టెంబర్23, జై భీమ్ న్యూస్ :**
బంగారం ధరలు మరింత దిగొచ్చాయి. వరుసగా రెండో రోజూ మంగళవారం గోల్డ్ ధర రూ.1.55 లక్షల దిగువకు పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ లేమి కారణంగా దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర ఏకంగా రూ.1,500 తగ్గి రూ.1,54,900కి పడిపోయింది. ధరలు తగ్గకముందు ఇది రూ.1,56,400గా ఉన్నది. బంగారం ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ, వెండి ధరల్లో మాత్రం యథాతథంగా నమోదయ్యాయి. కిలో వెండి రూ.2.42 లక్షలుగా కొనసాగుతున్నది.ఆన్‌లైన్ క్యాలిక్యులేటర్ వాడండిఫెడరల్ రిజర్వు అధికారుల కఠిన వ్యాఖ్యలు, దీనికి తోడు డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడం లోహాలపై ఒత్తిడిని పెంచిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. వచ్చే సమీక్షలో వడ్డీరేట్లను యథాతథంగా కొనసాగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఫెడ్ రిజర్వు ఉన్నతాధికారి వ్యాఖ్యలు ఈక్విటీలతోపాటు బం



గారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణమన్నారు. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర ఒక్క శాతం తగ్గి 4,315 డాలర్లకు పడిపోగా, వెండి 65.50 డాలర్ల వద్ద కొనసాగుతున్నది.




## బ్యాంకులు.. మూడు రోజుల సమ్మె నేపథ్యంలో నిర్ణయం

**బిజినెస్,సెప్టెంబర్23, జై భీమ్ న్యూస్ :**
వచ్చే ఆదివారం, సెప్టెంబర్ 27న దేశంలోని బ్యాంకులు పనిచేయనున్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు, గ్రామీణ ప్రాంతాల్లోని బ్యాంకులు ఆదివారం కూడా పని చేస్తాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. సెప్టెంబర్ 28–30 వరకు మూడు రోజులపాటు బ్యాంకు సిబ్బంది సమ్మె చేయబోతున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ (యూ ఎఫ్‌బీయూ) ప్రకటించిన సంగతి తెలిసిందే.వరుసగా మూడు రోజులపాటు బ్యాంకులు పని చేయకపోవడం వల్ల వినియోగ దారులకు ఇబ్బంది కలుగుతుందని, అందువల్ల ఆదివారం సెలవు రోజైనప్పటికీ బ్యాంకులు పనిచేసేలా నిర్ణయం తీసు కున్నామని కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది. ప్రజల బ్యాం కింగ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసు కున్నట్లు తెలిపింది. బ్యాంకులు, ఏటీఎంలు సెప్టెంబర్ 27 వరకు పూర్తి స్థాయిలో పని చేయాలని ఇటీవల ఆర్బీఐ ఆదే శించింది. ఈ నెల 26 నాలుగో శనివారం బ్యాంకులు పని చేయవు. అలాగే, 27వ తేదీ ఆదివారం సెలవు. ఆ తర్వాత 28, 29, 30.. ఇలా మూడు రోజులు సమ్మె.దీంతో వరు సగా ఐదు రోజులు సెలవులు రావడం వల్ల వినియో గదారులు ఇబ్బంది పడతారు. అందుకే..సెప్టెంబర్ 27, ఆది వారం బ్యాంకులు పని చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనికి ఆర్బీఐ కూడా ఆమోదం తెలిపింది. దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మాత్రమే ఆదివారం పని చేస్తాయి. సమ్మె వల్ల కలిగే ఇబ్బందుల గురించి వివిధ బ్యాంకులు ముందుగానే వినియోగదారులకు సమాచారం అందిస్తున్నాయి. వినియోగదారులు కూడా ఈ సమ్మెకు అనుగుణంగా ప్లాన్ చేసుకోవాల్సి ఉంటుంది.

## ఏప్రిల్ 1 నుంచి తప్పనిసరి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



**బిజినెస్,సెప్టెంబర్23, జై భీమ్ న్యూస్ :**
స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ గార్డ్ (టెంపర్ గ్లాస్)ల కోసం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) సర్టిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేస్తున్నది. దేశంలో స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ ప్రొటెక్టర్స్‌ను అమ్మడానికి ముందు ఆయా సంస్థలు రెగ్యులేటరీ అనుమతుల్ని పొందాల్సి ఉంటుందని సర్కార్ స్పష్టం చేసింది. వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని పేర్కొన్నది. దీనివల్ల నాసిరకం స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ గార్డ్‌ల అమ్మకాలకు బ్రేక్ పడుతుందని, విదేశాల నుంచి దిగుమతులు తగ్గి, స్వదేశంలో తయారుచేస్తున్న ఆప్టిమస్ ఇన్‌ఫ్రాకామ్ వంటి సంస్థలకు లాభిస్తుందని కేంద్రం భావిస్తున్నది.‘ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గూడ్స్ ఆర్డర్ 2021 నిబంధనలు స్మార్ట్‌ఫోన్ల స్క్రీన్ ప్రొటెక్టర్స్‌కూ వర్తిస్తాయి’ అంటూ సోమవారం విడుదలైన ఓ నోటిఫికేషన్ స్పష్టం చేసింది. కాగా, దీన్ని దేశీయంగా స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ గార్డ్‌ల ఉత్పత్తిని మొదలుపెట్టిన ఆప్టిమస్ ఇన్‌ఫ్రాకామ్ స్వాగతించింది. చైనా వంటి దేశాల నుంచి పెద్ద ఎత్తున భారత్‌లోకి నాసిరకం టెంపర్ గ్లాస్‌లు వస్తున్నాయని ఇండస్ట్రీ వర్గాలు చెప్తున్నాయి.

## కేంద్రం ‘గ్లోబల్ స్కిల్డ్ జాబ్ మ్యాపింగ్’!

**బిజినెస్,సెప్టెంబర్23, జై భీమ్ న్యూస్ :**
భారతీయ యువతకు విదేశాల్లో ఉపాధి అవకాశాలను మరింత పెంచేందుకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ కీలక అడుగు వేసింది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు వయోధికుల సంఖ్య పెరగడం వల్ల ఎదుర్కొంటున్న మానవవనరుల కొరతను భర్తీ చేయడానికి, సుమారు 20 దేశాల ఉద్యోగ ప్రమాణాలకు అనుగుణంగా భారత్ తన నైపుణ్య శిక్షణను మ్యాపింగ్ చేస్తోందని శాఖ సీనియర్ ఆర్థిక సలహాదారు మనీషా సేన్ శర్మ వెల్లడించారు.దాదాపు 20 దేశాల అవసరాలకు అనుగుణంగా మన పాఠ్యాంశాలను, ఉద్యోగ శిక్షణా ప్రమాణాలను సమీకరించే పనులు ప్రారంభమయ్యాయి. దీనివల్ల శిక్షణ పొందిన భారతీయ యువతకు విదేశాలలో సులువుగా ఉద్యోగాలు పొందే మార్గం సుగమం అవుతుంది. అంతర్జాతీయంగా కేర్‌గివింగ్ సంరక్షకులు), కన్స్ట్రక్షన్ (నిర్మాణ రంగం)లతో పాటు ఇతర స్కిల్డ్, సెమీ–స్కిల్డ్ విభాగాల్లో (యూఏఈ తదితర దేశాల్లో) భారతీయ యువతకు భారీగా డిమాండ్ ఉందని స్పష్టం చేశారు.ఇతర దేశాల్లో వయోధికులు పెరుగుతున్న వేళ, భారత్‌కు ఉన్న ‘జనాభా ప్రయోజనం’ రాబోయే కొన్నేళ్ల పాటు మనకు అతిపెద్ద అడ్వాంటేజ్ కానుందని పేర్కొన్నారు.

**వరల్డ్‌స్కిల్స్ షాంఘై 2026**
షాంఘైలో సెప్టెంబర్ 22 నుంచి 27 వరకు జరుగుతున్న ఈ ‘నైపుణ్యాల ఒలింపిక్స్’ టోర్నమెంట్‌లో భారత్ తరఫున 70 మంది సభ్యులతో కూడిన అతిపెద్ద బృందం 63 విభాగాల్లో పోటీపడుతోంది.మన దేశీయ శిక్షణా ప్రమాణాలను గ్లోబల్ స్టాండర్డ్స్‌కు తగ్గట్టు మారుస్తూ, స్వదేశంలోనూ, విదేశాల్లోనూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వర్క్‌ఫోర్స్‌ను సిద్ధం చేస్తున్నట్లు మనీషా సేన్ శర్మ తెలిపారు.

## జేఎస్‌డబ్ల్యూ ఈవీ వాణిజ్య వాహనాలు..

**బిజినెస్,సెప్టెంబర్23, జై భీమ్ న్యూస్ :**
జేఎస్‌డబ్ల్యూ గ్రూపునకు చెందిన జేఎస్‌డబ్ల్యూ గ్రీన్ టెక్ తాజాగా కమర్షియల్ ఎలక్ట్రిక్ వాహన విభాగంలోకి అడుగుపెట్టింది. యామ్‌స్టార్ బ్రాండ్‌తో ట్రక్కులు, బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది. వచ్చే నెలలో దేశీయ మార్కెట్లోకి అందుబాటులోకి రానున్న ఈ ఎలక్ట్రిక్ బస్సులు, ట్రక్కులను ఉత్పత్తి చేయడానికి రూ.2,500 కోట్ల పెట్టుబడితో మహారాష్ట్రలో ప్రత్యేక ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్టు జేఎస్‌డబ్ల్యూ గ్రూపు చైర్మన్ సజ్జన్ జిందాల్ తెలిపారు.ప్రస్తుతం ఈ ప్లాంట్ ఏడాదికి 15 వేల యూనిట్ల బస్సులు, ట్రక్కులు ఉత్పత్తి అవుతుండగా, డిమాండ్ అధికంగా ఉంటే వచ్చే కొన్నేండ్లలో ఈ సామర్థ్యాన్ని రెండింతలు 30 వేల యూనిట్లకు పెంచుకునే అవకాశం ఉందన్నారు.మంగళవారం ఆవిష్కరించిన వాహనాల్లో బస్సులు 7 మీటర్ల నుంచి 18 మీటర్ల పొడువు కలిగినవి కాగా, ట్రక్కులు 55 టన్నుల కంటే అధిక సామర్థ్యంతో తీ ర్చిదిద్దినవి. 150 కిలోవాట్ల నుంచి 500 కిలోవాట్లలో పు బ్యాటరీ సామర్థ్యంతో రూపొందించిన ఈ వాహనాలు రూ.80 లక్షల ప్రారంభ ధరతో లభించనున్నాయన్నారు.




## అదానీ గ్రూపునకు మరో పెద్ద ఊరట లభించింది.



**బిజినెస్,సెప్టెంబర్23, జై భీమ్ న్యూస్ :**
అదానీ గ్రూపునకు మరో పెద్ద ఊరట లభించింది. గ్రూపు షేర్లలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని, అదానీ కంపెనీలు సంబంధిత పార్టీలతో లావాదేవీలకు సంబంధించిన కీలక సమాచారాన్ని కూడా వెల్లడించకుండా నిబంధనలను అతిక్రమించాయంటూ అమెరికా హెడ్జ్ ఫండ్ హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణల నుంచి పూర్తి విముక్తి లభించింది. సంబంధిత పార్టీలతో లావాదేవీల సమాచార వెల్లడిలో నిబంధనల అతిక్రమణల ఆరోపణలపై జరిపిన దర్యాప్తులో భాగంగా సెబీ తీసుకునే న్యాయపరమైన చర్యల నుంచి అదానీ గ్రూపు పూర్తిగా తప్పించుకుంది. ఇందుకోసం అదానీకి చెందిన ఐదు కంపెనీలు సెబీకి రూ.1.5 కోట్లు చెల్లించి ఈ వ్యవహారాన్ని సెటిల్ చేసుకున్నాయి. ఇంతకు ముందు అమెరికా సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎ?సఈసీ)తోనూ అదానీ గ్రూపు ఇలాగే సెటిల్ చేసుకుంది. కార్పొరేట్ కంపెనీలపై వచ్చే ఆరోపణలపై సెబీ లాంటి నియంత్రణ సంస్థలు దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటాయి. అయితే, నియంత్రణ సంస్థలు చర్యలు తీసుకోక ముందే, కంపెనీలు కొంత మొత్తాన్ని చెల్లించి ఆ విషయానికి ఫుల్‌స్టాప్ పెట్టవచ్చు. ఇందుకోసం తనపై వచ్చిన ఆరోపణలను ఒప్పుకోవడంగానీ, తిరస్కరించడంగానీ చేయనవసరం లేదు. దీన్నే సెటిల్‌మెంట్ అంటారు. 2023 జనవరిలో అమెరికా హెడ్జ్ ఫండ్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్.. అదానీ గ్రూపుపై చేసిన ఆరోపణలు ఆ గ్రూపు కంపెనీల షేర్లను నేలమట్టం చేశాయి. గ్రూపు ప్రధాన ప్రమోటర్ గౌతం అదానీ తన సన్నిహిత బంధువుల ద్వారా గ్రూపులోని ఐదు లిస్టెడ్ కంపెనీల షేర్లలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరుపుతున్నారని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. దీనిపై సెబీతో సహా అనేక సంస్థలు దర్యాప్తు చేసినా, చివరికి పెద్దగా ఏమీ తేల్చలేదు. ఈ దర్యాప్తులు కూడా అదానీలను రక్షించేందుకు తూతూ మంత్రంగానే జరిగాయని అప్పట్లోనే ఆరోపణలు వచ్చాయి. తాజా సెటిల్‌మెంట్ ఈ అనుమానాలకు బలం చేకూర్చేలా ఉంది.

## వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లకు చౌక టారిఫ్ వోచర్లు!..




**బిజినెస్,సెప్టెంబర్23, జై భీమ్ న్యూస్ :**
తక్కువ ధరల్లో వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌ల కోసం ప్రత్యేక టారిఫ్ వోచర్ల (ఎస్‌టీవీ)ను టెలికాం సంస్థలు అందుబాటులోకి తీసుకురావాలని టెలికాం రెగ్యులేటర్ ట్రాయ్ ఆదేశించింది. ఈ మేరకు మంగళవారం ఓ కొత్త రెగ్యులేషన్‌లో స్పష్టం చేసింది. కాగా, ట్రాయ్ విడుదల చేసిన టెలికాం వినియోగదారుల రక్షణ (13వ సవరణ) నిబంధనలు 2026 ప్రకారం.. ఇప్పుడు డాటా, వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లతో కూడిన ప్లాన్ల తరహాలోనే కేవలం వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లతో ఉండే చౌక ప్లాన్లను 30 రోజులు, అంతకంటే తక్కువ కాలవ్యవధితో టెలికాం ఆపరేటర్లు తమ కస్టమర్లకు ఆఫర్ చేయాల్సి ఉంటుంది.ఎగుమతి సేవలను కనుగొనండి అయితే ఈ ఎస్‌టీవీలు ప్రీ–పెయిడ్ మొబైల్ కస్టమర్లకు బూస్టర్ రిచార్జ్‌ల వంటివి అంటున్న ట్రాయ్.. అదనంగా చెల్లిస్తే తక్కువ ధరల్లో అంతర్జాతీయ కాల్స్‌ను చేసుకొనే అవకాశాన్నీ కల్పించాలని చెప్తున్నది. ప్లాన్‌లో అపరిమిత కాల్స్ ప్రయోజనాన్నీ ఇవ్వాలని టెల్కోలకు స్పష్టం చేసింది.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
గురువారం 24- 09- 2026
www.jaibheemtv.com





# యాంజియోగ్రామ్ పరీక్ష అంటే ఏమిటి..?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**

గుండెకు సంబంధించిన సమస్యలను గుర్తించేందుకు యాంజియోగ్రామ్ కీలకమైన పరీక్ష. అయితే యాంజి యో గ్రామ్‌లో గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన రక్తనాళాల్లో ఎలాంటి పెద్ద అడ్డంకులు కనిపించలేదని తేలినంత మాత్రాన గుండెకు సంబ ంధించిన అన్ని సమస్యలు లేవని భావించ్ కూడదు. ముఖ్యంగా మహిళల్లో ఛాతిలో అసౌకర్యం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కారణం తెలియని అల సట వంటి లక్షణాలు ఉన్నప్పటికీ యాంజియోగ్రామ్ సాధారణంగా ఉండే సందర్భాలు కనిపిస్తాయి. దీనికి కారణం ప్రధాన రక్తనాళాల్లో కాకుండా గుండెలోని చిన్న రక్తనాళాల్లో సమస్యలు ఉండే అవకాశం ఉం ది. గుండెకు రక్తాన్ని తీసుకెళ్లే ప్రధాన రక్తనా ళాలను పెద్ద రహదారులతో పోలిస్తే, వాటి నుంచి విడిపోయే చిన్న రక్తనాళాలు చిన్న దారుల్లాంటివి. యాంజి యోగ్రామ్ ప్రధాన రక్తనాళాల్లోని అడ్డ ంకులను స్పష్ట ంగా చూపిస్తుంది. అయితే గుండెకు ఎక్కువ ఆక్సి జన్ అవసరమైన సమయంలో ఈ చిన్న రక్తనాళాలు తగినంతగా విస్తరించవు. కొన్నిసార్లు రక్తనాళాలు తాత్కాలికంగా సంకోచించడం వల్ల కూడా గుండెకు రక్తప్రసరణ తగ్గుతుంది. దీనిని సూక్ష్మ రక్తనాళాల పనితీరులో లోపంగా పేర్కొంటారు. ప్రధాన రక్తనా ళాల్లో పెద్ద అడ్డంకులు లేకపోయినా గుండెకు రక్త ప్రసరణ సరిగా జరగని పరిస్థితిని ఐనోకాగా పిలు స్తారు. ఈ సమస్య మహిళల్లో ఎక్కువగా కనిపించే అవకాశం ఉంది.

**లక్షణాలు ఎలా ఉంటాయి..**

మహిళల్లో గుండె సమస్యల లక్షణాలు ప్రతిసారీ ఛాతినొప్పి రూపంలోనే కనిపించవు. నడిచేటప్పుడు లేదా మెట్లు ఎక్కేటప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇ బ్బంది, అసాధారణ మైన అలసట, ఛాతిలో ఒత్తిడి, వీపు, భుజం, దవడ లేదా పై పొత్తికడుపులో అసౌ కర్యం, వికారం, తల తిరగడం, గతంతో పోలిస్తే శారీరక సామర్థ్యం తగ్గడం వంటి లక్షణాలు కూడా కనిపించే వీలు ఉంది. వీటిని చాలాసార్లు ఎసిడిటీ, ఒత్తిడి, నిద్రలేమి, రుతువిరతి లేదా రోజువారీ ప నుల వల్ల కలిగే అలసటగా భావించే అవకాశం ఉంది. అయితే ఇలాంటి లక్ష ణాలు పదేపదే వస్తుం టే లేదా సాధారణ పనులపై ప్రభావం చూపుతుంటే వైద్యులను సంప్రదించడం అవసరం.

**ఈ సమస్యలు ఉంటే..**

యాంజియోగ్రామ్ సాధారణంగా ఉన్నప్పటికీ గుం డెకు సంబంధించిన ప్రమాదాలు పూర్తిగా తొలగిపో యినట్లు కాదు. అధిక రక్తపోటు, మధుమేహం, అ ధిక కొలెస్ట్రాల్, అధిక బరువు, శారీరక శ్రమ లేక పోవడం, పొగతాగడం, కుటుంబంలో చిన్న వయ సులోనే గుండెజబ్బుల చరిత్ర వంటి అంశాలు గు ండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. మహిళల్లో వయసు పెరుగుతున్న కొద్దీ, ముఖ్యంగా మెనోపాజ్ దశకు చేరుకున్న తర్వాత కొన్ని ప్రమాద కారకాలు మరింత ప్రాధాన్యం సం తరించుకుంటాయి. యాం జియోగ్రామ్ తర్వాత కూడా లక్ష ణాలు కొనసాగితే చిన్న రక్తనాళాల పనితీరు, రక్తనాళాల సం కోచం వంటి ఇతర కారణాలను వైద్యులు పరిశీలిస్తారు. అవ సరాన్ని బట్టి ప్రత్యేక పరీక్షలు

## మగ శిశువులు జన్మిస్తే తల్లులకు

# ఎందుకు కష్టమో..?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**

ప్రసవం సమయంలో తల్లులు ఎదుర్కొనే నొప్పి, ఇబ్బందులకు ఇప్పటివరకు మానవ పరిణామ క్రమంలో జరిగిన శారీరక మార్పులనే ప్రధాన కారణంగా శాస్త్రవేత్తలు భావిస్తూ వచ్చారు. అయితే తాజా అధ్యయనం ప్రకారం.. పుట్టబోయే శిశువు లింగం కూడా ప్రసవం క్లిష్టతపై కొంత ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా మగ శిశువులు ఆడ శిశువులతో పోలిస్తే పుట్టుక సమయంలో ఎక్కువ బరువుతో ఉండే అవకాశం ఉండడంతో, ప్రసవ సమయంలో తల్లికి అదనపు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని పరిశోధకులు చెబుతున్నారు. దీనిని కాస్టీసన్ హైపోథిసిస్ గా పేర్కొన్నారు. అమెరికన్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ పరిశోధన, ప్రసవం ఎందుకు క్లిష్టంగా ఉంటుందనే అంశంపై కొత్త కోణాన్ని ముందుకు తెచ్చింది.

**క్లిష్టంగా మారిన ప్రసవం..**

మానవులు రెండు కాళ్లపై నడవడం ప్రారంభించిన పరిణామ క్రమంలో శ్రోణి భాగం నడకకు అనుకూలంగా కొంత సన్నగా మారింది. అదే సమయంలో మెదడు పరిమాణం పెరగడంతో శిశువుల తలలు కూడా పెద్దవయ్యాయి. ఫలితంగా పెద్ద తల ఉన్న శిశువు సన్నని జనన మార్గం గుండా బయటకు రావాల్సి రావడం ప్రసవాన్ని క్లిష్టంగా మార్చింది. ప్రసవ సమయంలో శిశువు ఒక నిర్దిష్టంగా తిరుగుతూ జనన మార్గం గుండా బయటకు రావాల్సి ఉంటుందని గత పరిశోధనలు చెబుతున్నాయి. అయితే ఇలాంటి క్లిష్ట ప్రసవాలు మనుషుల్లో మాత్రమే కాకుండా ఇతర క్షీరదాల్లోనూ కనిపిస్తున్నాయని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. దీంతో శిశువు లింగం కూడా ప్రసవ సమస్యల్లో పాత్ర పోషిస్తుందా అనే ప్రశ్నపై పరిశోధకులు దృష్టి సారించారు.

11 క్షీరద వర్గాలకు చెందిన 140 రకాల జంతువుల్లో పుట్టినప్పుడు మగ, ఆడ శిశువులబరువులను పరిశోధకులు పరిశీలించారు. చాలా జాతుల్లో మగ పిల్లలు ఆడ పిల్లల కంటే ఎక్కువ బరువుతో జన్మిస్తున్నట్లు గుర్తించారు. దీనివల్ల జనన మార్గం, శిశువు పరిమాణం మధ్య సరిపోకపోవడం, ప్రసవం ఎక్కువసేపు కొనసాగడం వంటి సమస్యల ముప్పు పెరుగుతుందని తెలిపారు.

మనుష ల్లోనూ దీనికి సంబంధించిన ఆధారాలు ఉ న్నాయని పరిశోధకులు పేర్కొన్నారు. నేపా ల్‌లో మగ శిశువులకు జన్మనిచ్చే తల్లు ల్లో ప్రసవం అడ్డంకులతో సాగించే అవ కాశం 18 శాతం ఎక్కువగా ఉన్నట్లు గత పరిశో ధనల్లో గుర్తించారు. భారత్‌లోనూ మగ శిశువులను మోసే గర్భాల్లో శస్త్రచికిత్స ద్వారా ప్ర సవం జరిగే అవకాశం 3 శాతం ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు.

**మగ శిశువుకు ఎక్కువ శక్తి..**

పరిణామ క్రమంలో తల్లి శరీరం మగ



శిశువుల పెరుగుదలకు ఎక్కువ శక్తిని కేటాయించడం వల్ల వారు పుట్టుకకు ముందే పెద్దగా ఎదిగే అవకాశం ఉంటుందని పరిశోధకులు భావిస్తున్నారు. పెద్దగా ఎదిగిన మగ పిల్లలు భవిష్యత్తులో ఎక్కువ సంతానాన్ని కలిగించే సామర్థ్యాన్ని పొందడం ద్వారా పరిణామ పరంగా ప్రయోజనం పొందవచ్చని అంచనా. అయితే దానికి ప్రతిఫలంగా ప్రసవ సమయంలో తల్లికి, శిశువుకు కొన్ని అదనపు ప్రమాదాలు ఎదురయ్యే అవకాశం ఉందని అధ్యయనం సూచిస్తోంది. అయితే మగ శిశువు పుట్టడం సహజంగానే ప్రమాదకరమని దీని అర్థం కాదు. తల్లి ఆరోగ్యం, పోషకాహారం, శ్రోణి పరిమాణం, శిశువు ఉన్న స్థానం, వైద్య సేవలు వంటి అనేక అంశాలు ప్రసవ ఫలితాలను ప్రభావితం చేస్తాయి. కాబట్టి శిశువు లింగాన్ని ఒక్కటే ప్రసవ సమస్యలకు కారణంగా పరిగణించలేమని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు.

# జీవగడియారం అంటే ఏమిటి.?


**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**

మన శరీరంలో నిద్ర, మెళకువ సమయాలను మాత్రమే కాకుండా హార్మోన్ల విడుదల, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మానసిక స్థితి వంటి అనేక అంశాలను నియంత్రించే అంతర్గత జీవ గడియారం ఉంటుంది. మెదడులోని చిన్న భాగం వెలుతురు, చీకటి సమాచారాన్ని గుర్తించి శరీర రోజువారీ కార్యకలాపాలను ఒక క్రమంలో నడిపిస్తుంది. ఈ సహజ రిథమ్ క్రమం తప్పితే దాని ప్రభావం కేవలం నిద్రపైనే కాకుండా మెదడు పనితీరుపైనా పడుతుంది. నిద్ర వేళలు తరచూ మారడం, రాత్రివేళల్లో ఫోన్ చూడడం, రాత్రి షిఫ్టుల్లో పనిచేయడం, సుదీర్ఘ ప్రయాణాలు చేయడం వంటి కారణాలు శరీర జీవ గడియారాన్ని గాడి తప్పిస్తాయి.

**సరిగ్గా పనిచేయకపోతే..**

జీవ గడియారం సరిగ్గా పనిచేయకపోతే ముందుగా ఏకాగ్రత, జ్ఞాపకశక్తిపై ప్రభావం కనిపిస్తుంది. ఎంతసేపు నిద్రపోయినా మెదడుపై మబ్బులా అనిపించడం, సాధారణంగా గుర్తుండే విషయాలను మర్చిపోవడం, పనిపై దృష్టి పెట్టలేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. దీనితోపాటు చిరాకు, ఆందోళన, మానసికంగా ఉత్సాహం తగ్గడం వంటి మార్పులు కూడా కనిపిస్తాయి. శరీర జీవ గడియారం దెబ్బతినడం వల్ల భావోద్వేగాలను నియంత్రించే మెదడు భాగాల పనితీరుపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలంగా నిద్రకు అంతరాయం కలిగితే భవిష్యత్తులో జ్ఞాపకశక్తి, మెదడు పనితీరు తగ్గే ప్రమాదం కూడా ఉంటుంది.

జీవ గడియారాన్ని సరిచేసుకోవడానికి ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రలేవడం ముఖ్యమైన అలవాటుగా పేర్కొంటున్నారు. వారాంతాల్లో కూడా ఎక్కువసేపు నిద్రపోయి సమయాన్ని మార్చకుండా ఒకే విధమైన షెడ్యూల్‌ను పాటించడం ఉపయోగకరంగా ఉంటుంది. నిద్రలేచిన తర్వాత కొద్దిసేపు సహజమైన సూర్యకాంతిలో ఉండడం శరీర గడియారానికి రోజును గుర్తించేందుకు సహాయపడుతుంది. రాత్రి సమయంలో కాంతిని తగ్గించడం, పడుకునే ముందు



తెరలను చూడడం తగ్గించడం, కెఫీన్‌ను రోజులో ముందుగానే తీసుకోవడం, భోజన సమయాలను సాధ్యమైనంత వరకు ఒకే విధంగా ఉంచడం, బయట కొంత శారీరక చురుకుదనం ఉండేలా చూసుకోవడం వంటివిఎంతగానో ఉపయోగపడతాయి.

**మెగ్నిషియం క్రీములు వాడొచ్చా..**

ప్రస్తుతం నిద్ర కోసం మెగ్నిషియం కలిగిన పాదాల క్రీములు మార్కెట్లో అందుబాటులో ఉన్నప్పటికీ, జీవ గడియారాన్ని క్రమబద్ధం చేసుకోవడంపైనే దృష్టి సారించాలి. నిద్ర, మెళకువ సమయాలను క్రమంలోకి తీసుకురావడం, వెలుతురు–చీకటి సహజ చక్రానికి అనుగుణంగా జీవించడం ద్వారా నిద్ర నాణ్యతను మెరుగుపరచుకోవచ్చు. ఈ మార్పులు చేసినప్పటికీ ఏకాగ్రత తగ్గడం, మానసిక స్థితి సరిగా లేకపోవడం లేదా నిద్రపోయినా అలసట కొనసాగడం వంటి సమస్యలు ఉంటే వాటిని సాధారణ అలసటగా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం అవసరం. ఇలాంటి లక్షణాలు నిద్రకు సంబంధించిన ఇతర సమస్యలకు సంకేతం అవుతాయని నిపుణులు చెబుతున్నారు.

# డెంగ్యూ లక్షణాలుంటేనే..

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**

డెంగ్యూ జ్వర బాధితులు పెరుగుతున్నారు. వీళ్లలో పిల్లలే అధికంగా ఉన్నారు. ఇది దోమకాటు వల్ల వచ్చే వైరల్ ఇన్‌ఫెక్షన్. డెంగ్యూ కలిగించే వైరస్‌ని వ్యాప్తి చేసే దోమలు రాత్రి కన్నా పగటి వేళల్లో ఎక్కువగా కుడతాయి. డెంగ్యూ వైరస్ సోకితే మూడు నుంచి అయిదు రోజులు జ్వరం ఉంటుంది. కానీ, డెంగ్యూ లక్షణాలు వెంటనే బయటపడవు. జ్వరం తగ్గిన తర్వాత ఇబ్బందులుం టాయి. పొట్టనొప్పి, వాంతులు, ప్లేట్‌లెట్స్ తగ్గడం, తెల్ల రక్తకణాల తగ్గుదల, నీరసం, బీపీ తగ్గుదల, ముక్కు కారడం వంటి సమస్యలుంటాయి.డెంగ్యూ నిర్ధారణ కాగానే పేరెంట్స్ భయపడతారు. పిల్లల్ని హాస్పిటల్‌లో చేర్చాలా? అని అడుగుతారు. డెంగ్యూ సోకినవాళ్లలో తీవ్రత మూడు రకాలుగా ఉంటుంది. వైరస్ వల్ల డెంగ్యూ జ్వరం మాత్రమే ఉంటుంది. కొందరిలో జ్వరంతోపాటు డెంగ్యూ లక్షణాలు బయటపడతాయి. కొద్దిమందిలో డెంగ్యూ లక్షణాలు తీవ్రంగా ఉంటాయి. డెంగ్యూ లక్షణాలు బయట పడితేనే హాస్పిటల్‌లో చేర్చాలి. తీవ్రమైన కడుపు నొప్పి, వాంతులు, నీరసం, తక్కువగా తినడం, మూత్రం సరిగా పోకపోవడం, ఎక్కువ సమయం నిద్ర పోవడం, చేతులు చల్లబడటం వంటి సమస్యలు ఉంటే హాస్పిటల్‌లో చికిత్స చేయించాలి. డెంగ్యూ తీవ్రంగా ఉంటే ఐసీయూలో చికిత్స అవసరం ఉంటుంది. ఏడాదిలోపు పిల్లల్లో డెంగ్యూ లక్షణాలు తీవ్రంగా ఉంటాయి. వాళ్లకు డెంగ్యూ సోకిందని తెలియగానే హాస్పిటల్‌లో చేర్పించాలి.యాంటీ బయాటిక్స్‌తో డెంగ్యూని తగ్గించలేము. సెకండరీ ఇన్‌ఫెక్షన్లు ఉంటే యాంటీ బయాటిక్స్ ఇస్తారు. లక్షణాలను బట్టి మందులు, ఫ్లూయిడ్స్ ఇస్తారు. డెంగ్యూ వచ్చిన వాళ్లందరికీ ప్లేట్‌లెట్స్ ఎక్కించాల్సిన అవసరం లేదు. ప్లేట్‌లెట్స్‌ని మందులతో పెంచలేము. ప్లేట్స్‌లెట్స్ ఎక్కించాల్సిన అవసరం ఉన్న స్థితిని వైద్యులే నిర్ణయించి చికిత్స చేస్తారు. డెంగ్యూ ఇంట్లో ఇకరికి వస్తే వారి నుంచి మరొకరికి వస్తుందనుకుంటారు. అదంతా ఒక అపోహ. కేవలం దోమకాటు ద్వారానే సోకుతుంది.

# రోజూ మధ్యాహ్నం వరకు నిద్రిస్తున్నారా..?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**

ఈ రోజుల్లో చాలామంది యువత రాత్రివేళల్లో ఎక్కువసేపు మేల్కొని ఉండడం, మధ్యాహ్నం వరకు నిద్రపోవడం, సాయంత్రం లేదా రాత్రి వ్యాయామం చేయడం వంటి జీవనశైలికి అలవాటు పడుతున్నారు. బయటకు చూస్తే ఇది సాధారణ అలవాటుగానే అనిపించినప్పటికీ, శరీరంలోని సహజ జీవ గడియారంపై దీని ప్రభావం పడుతుంది. నిద్ర, మెళకువ, హార్మోన్ల విడుదల, ఏకాగ్రత వంటి అనేక ప్రక్రియలను నియంత్రించే అంతర్గత గడియారం వెలుతురు, శారీరక చురుకుదనం, రోజువారీ అలవాట్ల ఆధారంగా పనిచేస్తుంది. నిద్ర, మెళకువ సమయాలు పదేపదే మారిపోతే ఈ గడి యారం కూడా గాడి తప్పే అవకాశం ఉంటుంది.ప్రతిరోజూ మధ్యాహ్నం నిద్రలేచే అలవాటు ఉంటే శరీరం ఆ సమయాన్నే ఉదయంగా భావించే పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల ఏకాగ్రతకు అనుకూలమైన సమయాలు మారిపోవడంతో చదువులు, పని, సమావేశాలు వంటి రోజువారీ కార్యకలాపాలపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా రాత్రి ఆలస్యంగా వ్యాయామం చేయడం సమస్యను మరింత పెంచుతాయి. వ్యాయామం వల్ల శరీర ఉష్ణోగ్రత, చురుకుదనం పెరుగుతాయి. నిద్రకు కొద్ది గంటల ముందు తీవ్రమైన వ్యాయామం చేస్తే శరీరం వెంటనే విశ్రాంతి స్థితిలోకి వెళ్లలేదు. దీంతో నిద్ర ఆలస్యమై, మరుసటి రోజు మేల్కొనే సమయం కూడా వెనక్కి వెళ్లే అవకాశం ఉంటుంది. ఈ చక్రం కొనసాగితే ఏకాగ్రత తగ్గడం, సంభాషణల సమయంలో దృష్టి నిలపలేకపోవడం, చదివిన విషయాన్ని సరిగ్గా గ్రహించలేకపోవడం వంటి సమస్యలు కనిపిస్తాయి.ఈ పరిస్థితిని సరిచేసుకోవడానికి జీవ గడియారానికి అనుగుణంగా రోజువారీ అలవాట్లను మార్చుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. నిద్రలేచిన తర్వాత మొదటి గంట లేదా రెండు గంటల్లో సహజమైన పగటి వెలుతురులో కొంత సమయం గడపడం శరీర గడియారాన్ని క్రమబద్ధం చేయడంలో సహాయపడుతుంది. వీలైనంత వరకు వ్యాయామాన్ని రోజులో ముందుగానే పూర్తి చేయడం, నిద్రకు కనీసం మూడు గంటల ముందు తీవ్రమైన వ్యాయామాన్ని ముగించడం మంచిది. రాత్రి సమయం దగ్గరపడే కొద్దీ కాంతిని తగ్గించడం, ఫోన్ వినియోగాన్ని తగ్గించడం, అధిక ఉద్దీపన కలిగించే కార్యకలాపాలకు దూరంగా



ఉండడం కూడా నిద్రకు శరీరాన్ని సిద్ధం చేయడంలో సహాయపడతాయి.

**ఈ లక్షణాలు కనిపిస్తే..**

సమయానికి నిద్రపోయే ప్రయత్నం చేసినప్పటికీ ఏకాగ్రత లోపించడం, మానసి క స్థితి తగ్గడం లేదా నిరంతరం అలసటగా అనిపించడం కొనసాగితే దాన్ని సాధారణ జీవనశైలిలో భాగంగా నిర్లక్ష్యం చేయకూడదు. శరీర గడియారం సరిగా పనిచేయకపోవడం కూడా ఇందుకు ఒక కారణం అవుతుంది. ముఖ్యంగా యువతలో నిద్ర, వ్యాయామం, పగటి వెలుతురు వంటి అంశాలకు సరైన సమయాన్ని కేటాయించడం మెదడు పనితీరుకు ఉపయోగపడుతుంది. పగలు--రాత్రి సహజ క్రమానికి శరీర గడియారాన్ని అనుసంధానం చేయడం ఏకాగ్రత, మానసిక ఆరోగ్యం, దీర్ఘకాలిక మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలకంగా మారతాయని నిపుణులు చెబుతున్నారు.